

న్యూయార్క్‌లో రూ. 263 కోట్లు పలికిన డైనోసార్ శిలాజం

AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక


షర్మిల బానిసత్వంపై మాట్లాడుతుంటే ఊసరవెల్లికే సిగ్గేస్తోంది: విష్ణువర్ధన్ రెడ్డి

సంపుటి : 03 సంచిక : 161 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 20-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## రోజా గారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి



- నగరి టీడీపీ ఎమ్మెల్యే భానుప్రకాశ్ పై వైసీపీ నేతల ఫైర్
- భానుప్రకాశ్ దిగజారుడు మాటలు మాట్లాడారన్న రజని
- భానుప్రకాశ్ వెంటనే రోజాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ మిగతా 2లో

రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి

రాష్ట్రానికి ఏం కావాలో పార్లమెంటు ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి: టీడీపీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచన

పార్లమెంటు సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీలకు నిర్దేశం

గత పాలకులు అన్ని ఆధారాలతో అడ్డంగా దొరికిపోయారని వైసీపీ నేతల్లో సీఎం చంద్రబాబు నాయుడు బాంబు పేల్చారు.

మద్యం కేసు విచారణ మరికొద్ది రోజుల్లో పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.

# రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి

### మోదీ చేసిన మంచి పనులను సభలో ప్రస్తావించాలి

### ప్రజలతో మరింత మమేకమవ్వండి

గత పాలకులు అన్ని ఆధారాలతో అడ్డంగా దొరికిపోయారని వైసీపీ నేతల్లో సీఎం చంద్రబాబు నాయుడు బాంబు పేల్చారు. మద్యం కేసు విచారణ మరికొద్ది రోజుల్లో పూర్తి అవుతుందని ఆయన తెలిపారు. మిగతా 2లో



## గుండె చికిత్స కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం



- రాష్ట్రంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్‌కీలక వ్యాఖ్యలు చేశారు.
- దేశంలో 33 శాతం మేర గుండెపోటు మరణాలు నమోదు కాగా, ఏపీలో 32 శాతం గుండెపోటు మరణాలు సంభవించినట్లు సర్వేలు చెబుతున్నాయన్నారు. మిగతా 2లో

## మాజీ అధ్యక్షుడు బోల్సొనారోకు 'యాంకిల్ మానిటర్'

బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో పై అక్కడి న్యాయస్థానం పలు ఆంక్షలు విధించింది.



బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో పై అక్కడి న్యాయస్థానం పలు ఆంక్షలు విధించింది. నేరస్థుల కదలికలను పర్యవేక్షించేందుకు ఉపయోగించే ఎలక్ట్రానిక్ మిగతా 2లో

## మాతో ఆటలాడితే కనుమరుగే.. బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. బ్రిక్స్ కూటమిపై మరోసారి విరుచుకుపడ్డారు.



వాషింగ్టన్: వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. బ్రిక్స్ కూటమిపై మరోసారి విరుచుకుపడ్డారు.అది 'చిన్న గ్రూప్' మిగతా 2లో

## గాజా కేథలిక్ చర్చిపై దాడి తప్పే

ట్రంప్‌నకు నెతన్యాహు సంజాయిషీ

గాజాలోని ఏకైక కేథలిక్ చర్చిపై దాడి చేసి తప్పు చేశామని ఇజ్రాయెల్ అంగీకరించింది.



వాషింగ్టన్: గాజాలోని ఏకైక కేథలిక్ చర్చిపై దాడి చేసి తప్పు చేశామని ఇజ్రాయెల్ అంగీకరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడుతూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి మిగతా 2లో

## ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా జీఎస్టీ పన్నుల రెవెన్యూను పెంచాలి

### ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రెవెన్యూ రాబడి పెరిగేలా కృషి చేయాలన్న మంత్రి పయ్యావుల

అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ఆదర్శంగా ఉండాలని సూచన

వ్యాట్ పన్నులు పెంచేందుకు పనిచేసిన వారికి అవార్డులు అందిస్తామన్న మంత్రి



రాష్ట్రంలో పనిచేస్తున్న వాణిజ్య పన్నుల శాఖ అధికారుల పనితీరు దేశానికే ఆదర్శమని, మిగతా 2లో

## హైడ్రో ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

ఆయన నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

# ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు

### మద్యం కేసు టార్గెట్ కాదు..

వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసు లో సిట్ నోటీసులు అందుకున్న ఎంపీ మిథున్ రెడ్డి విచారణకు హాజరయ్యారు.

రాజకీయ కక్షతో పెట్టిన తప్పుడు కేసు ఇది అని.. ఎట్టి పరిస్థితుల్లో ఇది నిలబడదని కామెంట్ చేశారు.

నోటి మాటలతో తనపై అక్రమంగా కేసులు బనాయించారని, అందుకు ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని పేర్కొన్నారు.



వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసు లో సిట్ నోటీసులు అందుకున్న మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం



- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటి బీఆర్ఎస్ వారసత్వాన్ని స్వీకరించి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నదనే అనుమానం కలుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఆందోళన కలిగిస్తే, కాంగ్రెస్ సర్కారు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు.

జనగామ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటి బీఆర్ఎస్ వారసత్వాన్ని స్వీకరించి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నదనే అనుమానం కలుగుతోందని మిగతా 2లో

ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగింది

కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

'చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేస్తున్న.. మా పాలమూరు ప్రాజెక్టులకు అడ్డం పడొద్దు.

మీరు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఉన్నది నిజమే అయితే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేసి మా ప్రాజెక్టులు పూర్తయ్యేలా ఉదారంగా ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న.

మీరు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడే కల్వకుర్తి ప్రాజెక్టు మొదలుపెట్టారు.

## చంద్రబాబు ..మా ప్రాజెక్టులకు

# అడ్డుపడొద్దు

### కేసీఆర్ శాపగ్రస్తుడు..

### 2034 వరకు ఈ పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రి: రేవంత్ రెడ్డి

### ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారు.

### పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదు

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలు లో మిగతా 2లో




## రేవంత్ రెడ్డి ఒక రాజకీయ లక్కీ భాస్కర్



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక రాజకీయ లక్కీ భాస్కర్ అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.
- ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసిన సభలో రాజకీయ విమర్శలా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.
- ఎన్నిసార్లు మందలించినా రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవడం లేదన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక రాజకీయ లక్కీ భాస్కర్ అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మిగతా 2లో

## మాజీ అధ్యక్షుడు బోల్సొనారోకు 'యాంకిల్ మానిటర్'

'యాంకిల్ మానిటర్' ధరించాలని సుప్రీం ఫెడరల్ కోర్టు ఆదేశించింది.సోషల్ మీడియా వినియోగించకుండా ఆంక్షలు విధించడంతోపాటు ఆయన కుమారుడు ఎడ్వర్డో బోల్సొనారో సహా ఏ రాయబారితోనూ మాట్లాడవద్దని స్పష్టం చేసింది. బ్రెజిల్ చట్టసభ సభ్యుడిగా ఉన్న ఎడ్వర్డో ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వీరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.గత ఎన్నికల సమయంలో బోల్సొనారో తిరుగుబాటు కుట్రకు ప్రణాళికలు రచించారనే ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆయన విచారణ ఎదుర్కోనున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఇంటితోపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలోనూ ఫెడరల్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇందుకోసం అరెస్టు మినహా రెండు సెర్చ్ వారెంట్లు పొందినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, ఇందులో బోల్సొనారో ప్రస్తావన లేదని సమాచారం.బ్రెజిల్‌లో 2022లో జరిగిన ఎన్నికల్లో అప్పటి అధ్యక్షుడు జైర్ బోల్సొనారో స్వల్ప తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. దాంతో ఫలితాలను అంగీకరించేందుకు ఆయన నిరాకరించారు. ఆ సమయంలో వేల సంఖ్యలో ఆయన మద్దతుదారులు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. పదవిలో కొనసాగేలా తిరుగుబాటు కుట్రకు బొల్సొనారో ప్రణాళికలు రచించినట్లు ఆరోపణలు వచ్చాయి.

## మాతో ఆటలాడితే కనుమరుగే.. బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

అంటూ విమర్శించిన ఆయన.. ఆ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తే గనుక 10 శాతం అదనపు సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పునరుద్ఘాటించారు.క్రిప్టో కరెన్సీ చట్టబద్ధతకు సంబంధించిన 'జీనియస్' బిల్లుపై సంతకం చేసిన ట్రంప్.. అనంతరం వైట్‌హౌస్ వద్ద మీడియాతో మాట్లాడారు. "బ్రిక్స్ అనే ఓ చిన్న గ్రూప్ ఉంది. అది చాలా వేగంగా తన ఉనికిని కోల్పోతోంది. వారిని మేం చాలా బలంగా కొట్టాం. డాలర్ ఆధిపత్యాన్ని నియంత్రించాలని వారు చూస్తున్నారు. మా కరెన్సీ ప్రమాణాన్ని అధిగమించాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే వారిపై టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించాం" అని ట్రంప్ వెల్లడించారు."మాతో ఆటలు వద్దు. అమెరికా డాలర్‌కు గ్లోబల్ రిజర్వ్ హోదా ఉంది. దాన్ని ఎప్పటికీ కొనసాగించాల్సిన అవసరం ఉంది.

## గాజా కేథలిక్ చర్చిపై దాడి తప్పే

బెంజిమన్ నెతన్యాహు తప్పు అంగీకరించారని వైట్‌హౌస్ వెల్లడించింది."గాజాలోని కేథలిక్ చర్చిపై దాడి చేయడం ఇజ్రాయెల్ చేసిన తప్పేనని ట్రంప్‌కు నెతన్యాహు తెలిపారు" అని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెల్లడించారు. "గాజాలోని ఏకైక చర్చిపై జరిగిన దాడిపై విచారం వ్యక్తం చేస్తున్నాం. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాం" అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం కూడా ఒక ప్రకటనలో తెలిపింది.కాగా అంతకుముందు గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతంలో గాజా మానవతా నిధి (జీహెచ్‌ఎఫ్) ఆహార పంపిణీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది మృతిచెందారు. మరొకరు కత్తిపోట్లకు గురై మరణించారు. హమాస్ మిలిటెంట్ గ్రూపు భయాందోళనలను సృష్టించడంతోపాటు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఈ తొక్కిసలాట జరిగిందని జీహెచ్‌ఎఫ్ ఆరోపించింది

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఆందోళన కలిగిస్తే, కాంగ్రెస్ సర్కారు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్‌ను కూడా నాడు ట్యాప్ చేశారని, ఆయనెట్లా కేసీఆర్‌ను కాపాడుతారని ప్రశ్నించారు.కేసీఆర్ లాంటి చండాలమైన వ్యక్తిని తానెక్కడా చూడలేదన్నారు. భార్యాభర్తలు బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి విన్న ఘనుడు కేసీఆర్ అని సంజయ్ దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, వందశాతం వర్తింపజేస్తే, కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదింపజేసే బాధ్యత తీసుకుంటామన్నారు.51 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లను అందిస్తోందని, మరి కాంగ్రెస్ ఒరగబెట్టిందేంటని నిలదీశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చితే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగనివ్వబోమని, అన్ని అంశాలపై కేంద్రం కమిటీ వేస్తున్నట్లు ప్రకటించిందని సంజయ్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార కర్తలుగా బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు మాజీ సర్పంచులే ముందుండి పనిచేస్తారన్నారు.

## రేవంత్ రెడ్డి ఒక రాజకీయ లక్కీ భాస్కర్

ఈ మేరకు ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసిన సభలో రాజకీయ విమర్శలా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నిసార్లు మందలించినా రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవడం లేదన్నారు. అందివచ్చిన అవకాశంలో రేవంత్ రెడ్డి ఓ రాజకీయ లక్కీ భాస్కర్ అని అన్నారు. వెళ్ళిన ప్రతి చోట పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్నాడు.. ఆయన మాటలను ఆ పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఖండించారని చెప్పారు. కొల్లాపూర్‌లో నిర్వహించిన సభలో 40 నిమిషాల రేవంత్ రెడ్డి ప్రసంగంలో 38 సార్లు కేసీఆర్ నామస్మరణ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి పాలమూరుకు ఏం చేశాడు? అని ప్రశ్నించారు.కేసీఆర్ నామస్మరణతో రేవంత్ తన పాపం ప్రక్షాళన చేసుకుంటున్నాడని భావిస్తున్నట్లు తెలిపారు.

## ఇప్పటికైనా ఆ ఎమ్మెల్యే తప్పు ఒప్పుకోవాలి

మాజీ మంత్రి రోజాపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేతలు మండిపడుతున్నారు. మాజీ మంత్రి విడదల రజని కూడా దీనిపై స్పందించారు. "మాజీ మంత్రి రోజా గారిపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. అతను మాట్లాడిన దిగజారుడు మాటలు సమాజం లోని మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. టీడీపీ నాయకులు మహిళలను ఎలా అగౌరవంగా చూస్తారో చెప్పడానికి ఆ మాటలే నిదర్శనం. కనీసం ఇప్పటికైనా ఆ ఎమ్మెల్యే తప్పుని ఒప్పుకుని రోజా గారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా" అంటూ రజని ట్వీట్ చేశారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలు

రాష్ట్రంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్‌కీలక వ్యాఖ్యలు చేశారు.దేశంలో 33 శాతం మేర గుండెపోటు మరణాలు నమోదు కాగా, ఏపీలో 32 శాతం గుండెపోటు మరణాలు సంభవించినట్లు సర్వేలు చెబుతున్నాయన్నారు. కెనడాలో అత్యధికంగా 35 శాతం మేర గుండె పోటు మరణాలు సంభవించినట్లు సర్వేలు చెబుతున్నాయని, గుండెపోటు మరణాల్ని ఛాలెంజ్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రివెంటివ్ కార్డియాలజీ పై దృష్టి సారించాలని సత్యకుమార్ వ్యాఖ్యానించారు."ప్రభుత్వాసుపత్రుల్లో గుండె చికిత్స కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నా. ఒంగోలులో ఇటీవలే క్యాథ్ ల్యాబ్‌ను ప్రారంభించా. గుంటూరు జీజీహెచ్‌లో 110 ఓపెన్ హార్ట్ సర్జరీలు, 3 హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయడం అభినందనీయం. సమాజంలో డిసీజ్ బర్డెన్ పెరుగుతున్నందున డాక్టర్లల్లో సేవాభావం పెరగాలి. యువతలో మానసిక వికాసానికి డాక్టర్లు ప్రధాన భూమిక పోషించాలి. వైద్యారోగ్యశాఖ చేపట్టిన ఎన్సీడీ 3.%ూ% సర్వే 70 శాతం పూర్తయ్యింది. 4.5 కోట్ల మందికి ఎన్సీడీ 3.%ూ% సర్వేలో 45 లక్షలమందికి మధుమేహం, 30 లక్షల మందికి బీపీ ఉన్నట్లు తేలింది. 80 శాతం డిసీజ్ బర్డెన్ ఎన్సీడీ వల్లే ఉంటోంది.

## న్యూయార్క్‌లో రూ. 263 కోట్లు పలికిన డైనోసార్ శిలాజం

న్యూయార్క్ నగరంలో ఒక పురాతన డైనోసార్ శిలాజాన్ని వేలం వేయగా అది 30.5 మిలియన్ డాలర్లకు అమ్ముడుపోయింది. భారతీయ కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 263 కోట్లు. సోత్ బీ సంస్థ ఇటీవల నిర్వహించిన అరుదైన వస్తువుల వేలంలో ఈ డైనోసార్ శిలాజం కూడా ఉంది. దీనికి వేలం నిర్వహించగా ఊహించని రీతిలో భారీ ధర పలికింది.ప్రపంచంలోనే అత్యంత విలువైన డైనోసార్ అస్థిపంజరాలలో ఇది మూడవదిగా నిలిచింది. గత ఏడాది జూలైలో జరిగిన వేలంలో అపెక్స్ అనే డైనోసార్ శిలాజం 44.6 మిలియన్ డాలర్లకు అమ్ముడుపోయింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ. 380 కోట్లు. భద్రతా కారణాల దృష్ట్యా ఈ డైనోసార్ శిలాజాన్ని ఎవరు కొనుగోలు చేశారో వేలం నిర్వాహకులు వెల్లడించలేదు. ఇది సుమారు 150 మిలియన్ సంవత్సరాల క్రితం నాటిదని వారు తెలిపారు.

## షర్మిల బానిసత్వంపై మాట్లాడుతుంటే ఊసరవెల్లికే సిగ్గేస్తోంది: విష్ణువర్ధన్ రెడ్డి

టీడీపీ, వైసీపీ, జనసేనన ఎంపీలు బీజేపీకి బానిసలు అంటూ ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. బానిసత్వానికి అడ్రస్ అడిగితే "షర్మిల" అని చెబుతారని... అలాంటి షర్మిల ఇప్పుడు బానిసత్వంపై అన్ని పార్టీలకు మాస్టర్ క్లాస్ ఇస్తుంటే ఊసరవెల్లికే సిగ్గేస్తోందని విమర్శించారు.ఈ మేరకు ఆయన షర్మిల చేసిన ట్వీట్ ను కూడా పంచుకున్నారు. అంతకుముందు, షర్మిల తన ట్వీట్ లో మూడు పార్టీల ఎంపీలపై నిప్పులు చెరిగారు. టీడీపీ, జనసేన, వైసీపీ ఎంపీలు పేరుకే ఎంపీలు... వీళ్లంతా బీజేపీకి బానిసలే... వీరికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యం... రాష్ట్ర హక్కుల కన్నా మోదీ మెప్పు పొందడమే మిన్న... పదవులు అనుభవించడంపై ఉన్న శ్రద్ధ విభజన హామీలపై లేదు... తమ నోరును హక్కుల కోసం కాకుండా, మోదీ జపం చేయడానికి మాత్రమే వాడతారు... అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# చంద్రబాబు ..మా ప్రాజెక్టులకు అడ్డుపడొద్దు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేస్తున్న.. మా పాలమూరు ప్రాజెక్టులకు అడ్డం పడొద్దు.మీరు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సమానంగా అభివృద్ధి చేందాలనే ఆలోచనతో ఉన్నది నిజమే అయితే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేసి మా ప్రాజెక్టులు పూర్తయ్యేలా ఉదారంగా ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న. మీరు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడే కల్వకుర్తి ప్రాజెక్టు మొదలుపెట్టారు. మీరు సీఎంగా ఉన్నప్పుడే బీమా, కోయిల్ సాగర్, నెట్టెంపాడు ప్రాజెక్టులు వచ్చాయి. మీరు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు మొదలయ్యాయి.మీరు పదేళ్లు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులను కేసీఆర్ తన హాయంలో పూర్తిచేయలేదు. ఇప్పుడు మీరు ఈ ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏ మేరకు న్యాయం. గతంలో పాలమూరు జిల్లాను మీరు దత్తత తీసుకున్నానని చెప్పారు. మా ప్రాజెక్టులను పూర్తి చేసుకోనిచ్చి మమ్మల్ని బ్రతకనివ్వండి అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం వెనక నుండి 4 టీఎంసీల నీళ్లు తీసుకువెళ్లడాకి అవకాశం ఉంటే ఇప్పుడు తొమ్మిదిన్నర టీఎంసీల నీళ్లు తరలించేందుకు మీరు ప్రాజెక్టులు పెట్టుకున్నారు. రోజుకు 3 టీఎంసీల నీళ్లు తరలించే రాయలసీమకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేసి మీ ఉదారతను ప్రదర్శించండి. మా పాలమూరు బిడ్డలు కృతజ్ఞత ఉన్నవారు. మీ మేలు ఎప్పటికి మర్చిపోమన్నారు.మా విజ్ఞప్తులు మీరు వినకపోతే పోరాటాలు ఎలా చేయాలో పాలమూరుకు తెలుసు. మాకు పౌరుషం ఉంది. పోరాడి సాధించుకునే శక్తి ఉంది. ఈ పోరాటానికి నాయకత్వం నేను వహిస్తాను' అన్నారు. అక్కడి సూర్యుడి ఇక్కడ ఉదయించినా, ఇక్కడి సూర్యుడు అక్కడ ఉదయించినా పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత నాది అని చెప్పారు."మరో పదేళ్లు ఈ పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటాడు. తెలంగాణలో ఈరోజు అందరూ బాగుపడుతుంటే ఇక మమ్మల్ని ఎవరు అడుగుతారని కేసీఆర్ దుఃఖపడుతున్నాడు. కానీ కేసీఆర్ శాపగ్రస్తుడు. నీ దుఃఖం పదేళ్ల వరకు అలాగే ఉంటుంది. ఆ దుఃఖం పెరిగి పెద్దదై.. భూతమై నిన్ను కబలిస్తుంది తప్ప నీకు విముక్తి లేదు కేసీఆర్, నీ కళ్ల ముందే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. ఆ బాధ్యత మేం తీసుకుంటాం" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే, ఆయన ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు.వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పదేళ్ల హయాంలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయకుండా, ఇప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే దుఃఖం వస్తోందని కేసీఆర్ అనడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పాలమూరు పచ్చగా మారుతుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తోందని చురక అంటించారు.పాలమూరు అంటే కేసీఆర్‌కు చిన్నచూపు అని, అయినప్పటికీ ఆయనకు మద్దతిస్తున్న ఈ జిల్లా నేతలు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టులను పక్కన పెట్టారని ఆరోపించారు. కానీ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం మాత్రం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అది కూడా 2019లో కడితే 2023లో కూలిపోయిందని విమర్శించారు.1994 నుంచి పదేళ్లు తెలుగుదేశం అధికారంలో ఉందని, 2004 నుంచి పదేళ్లు కాంగ్రెస్, 2014 నుంచి 2023 డిసెంబరు వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. అయితే, 2034 వరకు పాలమూరు బిడ్డ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. దీనిని కేసీఆర్ తన గుండెల మీద రాసుకోవాలని పేర్కొన్నారు.

# అన్ని ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన గత పాలకులు

గత ఐదేళ్లలో ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. దోపిడీ జరిగిన స్థాయిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. కేసు విచారణ పారదర్శకంగా జరగాలనే తాను ఇప్పటివరకూ మాట్లాడలేదని చెప్పారు. వైసీపీ నేతలు చేసిన తప్పుల్ని కూటమి నాయకులపైకి నెడుతున్నారని వ్యాఖ్యానించారు.కూటమి ఎంపీలు కేంద్రంలో కీలకంగా ఉన్నారని, వాళ్ల పని తీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర సమస్యలే ఏజెండాగా పార్లమెంట్‌లో ఎంపీలు గట్టిగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ప్రగతిని ఎంపీలందరూ పార్లమెంట్‌లో వివరించాలని పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేశ్, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

మోదీ చేసిన మంచి పనులను సభలో ప్రస్తావించాలి

"పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్ల వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి" అని సీఎం సూచించారు.

రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి

"ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి... రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే 'నరేగా'కు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను" అని చంద్రబాబు వివరించారు.

ప్రజలతో మరింత మమేకమవ్వండి

"రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు... పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు.

# రెవెన్యూ రాబడి పెరిగేలా కృషి చేయాలి

వారు పనితీరులో ఎవ్వరికీ తీసిపోరని ఏపీ ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తాడేపల్లిలోని రాష్ట్ర వాణిజ్య పన్నుల సంస్థ కార్యాలయంలో నిన్న జేసీ, డీసీ (జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు) లతో ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్క్ షాపు కార్యక్రమానికి మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు తమ అనుభవాన్ని ఉపయోగించి సంస్థ మరింత పురోభివృద్ధి చెంది ఆదాయాన్ని ఆర్జించేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. అధికారులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వ్యాపారాలు చేసుకొనే ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా జీఎస్టీ పన్నుల రెవెన్యూను పెంచాలన్నారు. ఇందులో ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ పరంగా అధికారులకు అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వానికి రాష్ట్రంలో పెట్టుబడులు ఎంత ముఖ్యమో అదే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కూడా అంతే ముఖ్యమన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది పన్నుల వసూళ్లలో వృద్ధి సాధించామని ఇందుకు టీమ్‌గా పనిచేసిన సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయ్యిందని ఇంకా మరింత బాధ్యతాయుతంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నెలలోపు శాఖ ప్రగతిలో మార్పులు తప్పనిసరిగా కనిపించాలని అన్నారు రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తీసుకుని తాను కూడా ఎంతో ఇష్టంగా పనిచేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగు లు కూడా సమర్థవంతంగా తమ సేవలను రాష్ట్రాభివృద్ధి కోసం ఉపయోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళుతుందన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి అక్రమంగా వచ్చే ఆయిల్ తదితర దిగుమతులు చేసుకునే వాళ్లు పన్ను వసూళ్ల నుంచి తప్పించుకోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అక్రమ రిజిస్ట్రేషన్స్‌ను సమర్థవంతంగా అరికట్టే విధంగా జాయింట్ కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసుకుని సంయుక్తంగా తనిఖీలతో వాటిని సరిచేయాలన్నారు.

# తప్పుడు కేసులు నాకేమీ కొత్త కాదు.. కూటమి టార్గెట్ అదే

ఎంపీ మిథున్ రెడ్డి విచారణకు హాజరయ్యారు.ఈ మేరకు ఢిల్లీలో ఉన్న ఆయన కాసేపటి క్రితం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి విజయవాడలోని సిట్ కార్యాలయానికి వెళ్లనున్నారు. ఈ క్రమంలోనే ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ కక్షతో పెట్టిన తప్పుడు కేసు ఇది అని.. ఎట్టి పరిస్థితుల్లో ఇది నిలబడదని కామెంట్ చేశారు.నోటి మాటలతో తనపై అక్రమంగా కేసులు బనాయించారని, అందుకు ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని పేర్కొన్నారు. ఈ పరిణామంతో కొందరు తాత్కాలికంగా రాక్షస ఆనందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని.. ధైర్యంగా కేసును ఎదుర్కొంటామని అన్నారు. అదేవిధంగా సిట్‌కు పూర్తిగా సహరిస్తానని తెలిపారు. అయితే, కాసేపట్లో సిట్ కార్యాలయానికి మిథున్ రెడ్డి రానుడటంతో అక్కడ భారీగా పోలీసులను మోహరించారు. వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వస్తారనే సమాచారం మేరకు సిట్ ఆఫీస్ రూట్‌లో పికెటింగ్స్, బారికేడ్లను ఏర్పాటు చేశారు.

ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరారు.వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఢిల్లీలో సాక్షితో మాట్లాడుతూ..'ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయి. మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవు. కేసులకు భయపడే ప్రసక్తి లేదు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారు.

మద్యం కేసు టార్గెట్ కాదు..

తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్మెంట్లు తీసుకుంటున్నారు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవు. నోటి మాటలతో ఇచ్చిన స్టేట్మెంట్లు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానుఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో మీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదో రకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని స్టేట్మెంట్లు తీసుకున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?. అధికారులను బెదిరించి మాకు వ్యతిరేకంగా స్టేట్మెంట్లు తీసుకున్నారు. రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదే.

నోటి మాటలతో కథలు..

మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు. ఆ తర్వాత 30,000 కోట్లు.. అటు తర్వాత 3000 కోట్లు అని అంటున్నారు. 3000 కోట్లు ఎక్కడ అంటే.. ఎలక్షన్‌లో ఖర్చు పెట్టారని చెబుతున్నారు. సిట్ చెప్పే కట్టు కథలు నమ్మదగినవి కాదు. ఎక్కడైనా డబ్బును సీజ్ చేశారా?. పెట్టుబడులు పెట్టారా?. ఇవన్నీ లేకుండా కేవలం నోటి మాటతో కథలు చెబుతున్నారు. అరెస్టు చేసి ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే ఈ కేసులు పెట్టారు.. ఈ కేసు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఒక ఎంపీగా నా పాత్ర పార్లమెంటు నియోజకవర్గం వరకే పరిమితం. మద్యం విధానాల్లో నేను జోక్యం చేసుకోలేదు. పార్లమెంటులో చట్టాల రూపకల్పనలో చర్చల్లో పాల్గొనడమే మా పని. మరెక్కడ కూడా నేను జోక్యం చేసుకోలేదు. కేవలం కక్ష సాధింపులో భాగంగానే కేసులు బనాయించారు. ఈ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్నింటికీ మేము రెడీగా ఉన్నాం. తప్పు చేయనంతవరకు భయపడాల్సిన పనిలేదు' అని అన్నారు.

# హైడ్రో ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆయన నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు. ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ... అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు.పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని, అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు.ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు.విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సి ఇ నారాయణ, ఎస్ ఈ లు వెంకటరమణ , ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్ తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# ఐదేళ్లు వైసీపీ దొంగలముఠా రాష్ట్రాన్ని..

# నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచేసింది : ప్రత్తిపాటి

దిగజారిన వైసీపీ దొంగలు బరితెగించి ప్రజలకు అబద్ధాలు..అసత్యాలు చెబుతున్నారు

దేశానికి తామే స్వాతంత్ర్యం తెచ్చామనేలా విషప్రచారం చేస్తున్నారు

ఐదేళ్లపాటు చీపురుతో ఊడ్చినట్టు శుభ్రంగా దోచేసి..ఇప్పుడు నీతిమంతులమంటే ప్రజలు నమ్ముతారా..?

లింగంగుంట్ల, కావూరు, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెంలో రూ.73లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధిపనులు ప్రారంభించి..

శంఖుస్థాపన చేసిన ఎమెల్యే ప్రత్తిపాటి. మంత్రి వాసంశెట్టి సుభాష్... ఐ.ఏ.ఎస్ కృష్ణతేజ.





**చిలకలూరిపేట జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని.. నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచుకున్న దొంగలు తమపై... కూటమిప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని ఇంకా నమ్మించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, దేశానికి తామే స్వాతంత్ర్యం తెచ్చామని చెప్పుకునే దుస్థితికి వైసీపీ దొంగలు దిగజారారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి.. మంత్రి వాసంశెట్టి సుభాష్, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజలతో కలిసి చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో రూ.30లక్షల ఆర్.డబ్ల్యూ.ఎస్ నిధులతో పునరుద్ధరించిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించి విలేకరులతో మాట్లాడారు. అనంతరం మంత్రి సుభాష్.. ఎమ్మెల్యే ప్రత్తిపాటి కావూరు, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం గ్రామాల్లో రూ.30లక్షలతో నిర్మించే సీసీరోడ్లు, రూ.10లక్షలతో వేయనున్న గ్రావెల్ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేశారు. కోమిటినేనివారిపాలెం ప్రభుత్వ పాఠశాలలో రూ.3లక్షలతో ఏర్పాటుచేసిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే.. మంత్రి ఇరువురూ ఉత్సాహంగా గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ పనితీరు, పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్ని కష్టాలున్నా.. ఆర్థిక సమస్యలున్నా అన్నింటినీ పట్టుదలతో అధిగమిస్తూ, ప్రజలకోసం పనిచేస్తుండటాన్ని వైసీపీనేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. నిన్న దొంగలముఠా అంతా చిలకలూరిపేటకు వచ్చి పచ్చి అబద్ధాలాడిందని, చివరకు ప్రజల్ని నమ్మించడానికి నోటికొచ్చినట్టు మాట్లాడారన్నారు.

**ప్రజల సంతోషాన్ని ఓర్వలేకే వైసీపీ దొంగలు విషప్రచారం చేస్తున్నారు**

ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని చీపురుతో ఊడ్చినట్టు వైసీపీనేతలు దోచేశారని, వారి దోపిడీ దెబ్బకు ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా, ఎన్నడూ లేనంత మెజారిటీతో టీడీపీని గెలిపించినా వారికి బుద్ధి రాలేదని ప్రత్తిపాటి మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు తరిమికొడితే గుంటూరుకు వెళ్లిన దొంగలు..అక్కడ ఛీ కొట్టించుకొని మరలా సిగ్గులేకుండా చిలకలూరిపేటకు వచ్చి నీతిమంతుల్లా మాట్లాడుతున్నారన్నారు. దుర్మార్గపాలన నుంచి ప్రజలు ఇప్పడిప్పుడే సంతోషంగా ఉండటాన్ని చూసి ఓర్వలేకనే వైసీపీ దొంగలు విషప్రచారం చేస్తున్నారన్నారు. తననో... ప్రభుత్వాన్నో.. ముఖ్యమంత్రినో విమర్శించకపోతే ఆ దొంగలకు నిద్ర పట్టదన్న ప్రత్తిపాటి.. ప్రజలు ఉమ్మేస్తున్నా వారి వైఖరి మారడంలేదన్నారు.

**సొంతపార్టీ వారే ఈ దొంగలు మాకొద్దని మొత్తుకుంటున్నారు..**

సొంతపార్టీ వారే ఈ దొంగలు మాకొద్దని మొత్తుకుంటున్నారని, తప్పులు, మోసాలు చేసిన ఆ దొంగలపై ఆ పార్టీ కార్యకర్తలే కేసులు పెట్టినా..కోర్టులను ఆశ్రయించినా వారి బుద్ధి మారలేదన్నారు. ఒకసారి మాయమాటలు చెప్పిన దొంగల్ని చిలకలూరిపేట ప్రజలు నమ్మారని, మరోసారి వారిని ఆదరించడానికి ఎవరూ సిద్ధంగా లేరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఐదేళ్లపాటు చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాల్ని అప్పనంగా దోచుకున్న వారంతా ఇక్కడి ప్రజల్లో విషబీజాలు నాటే ప్రయత్నం చేశారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.

**గ్రామస్తుల ఐక్యతను అభినందిస్తున్నాను : కృష్ణతేజ..**

మూడు గ్రామాల ప్రజలు ఒకేతాటిపై నిలిచి తాగునీటి ప్లాంట్ పునరుద్ధరణలో భాగస్వాములయ్యారని, వారి ఐక్యతను అభినందిస్తున్నానని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. తాగునీటి సమస్య గురించి గతంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గారు తనకు చెప్పిన వెంటనే ప్రభుత్వంతో సంప్రదించి... పరిష్కారం దిశగా చొరవ చూపడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్య పరిష్కారానికి ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కృష్ణతేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, కందుల రమణ, గట్టినేని విజయ్ సాయి, గంగా శ్రీనివాసరావు, అరెకట్ల కోటేశ్వరరావు, కోడె హనుమంతరావు, రెడ్డయ్య, తుబాటి కిషోర్, తుబాటి ప్రసాద్, మస్తాన్, సురేష్, బొప్పుడి చంద్ర, వెంకట ప్రసాద్, కోడె మణి, నాయుడు రమేష్, మద్దాలి వెంకట స్వామి, హరిప్రసాద్, కేతినేని శ్రీను, నాయుడు చిన్న, మన్నవ శివయ్య, దేవదానం, మాలంపాటి ఉమా, సామినేని వెంకటేశ్వర్లు, మామిళ్లపల్లి చందు, గట్టినేని రమేష్, గట్టుని సుమంత్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దాం..ప్లాస్టిక్ ను నిషేధిద్దాం..!



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..!

**వింజమూరు జూలై 19 (అఖండ భూమి న్యూస్):** స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దామని, ప్లాస్టిక్ ను నిషేధిద్దామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్వచ్ఛ్ ఆంధ్ర..స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. నెలలో మూడోవారమైన శనివారం రోజున వింజమూరులోని స్థానిక బంగ్లా సెంటర్ నుండి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో, సర్పంచి నల్లగొండ్ల సృజన, ఉప సర్పంచ్ గున్నం సుశీల, ఎం ఈ ఓ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామారావు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్యతో, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మరియు మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం హైస్కూల్లో విద్యార్థులతో కలసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ప్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెరటి తోటను ప్రారంభించారు. తోటలోనికి వెళ్లి కూరగాయ మొక్కలను పరిశీలించారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లలో పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని, దీనికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అందులో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నాను అన్నారు. ప్లాస్టిక్ ను ప్రతి ఒక్కరు నిషేదించాలని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ తినడం వల్ల మూగ జీవాలు చనిపోతాయని తెలిపారు. కృత్రిమ బ్యాగులు వాడడం మంచిదని తెలిపారు. అంతకుముందు ప్లాస్టిక్ ను నిషేధించాలని, దుకాణాల వద్దకు వెళ్లి, దుకాణదారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. దానివల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, కరపత్రాలను పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వింజమూరులో డ్రైనేజీ సమస్య అధికమించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులు నాయకులతో మాట్లాడారు. అధికారులు నాయకులు కమిటీగా ఏర్పడి ఏ విధంగా ముందుకు పోవాలో ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా బంగ్లా సెంటర్లోని, చికెన్ దుకాణాలు, మరొక చోటకి మార్చే విధానం కూడా, కమిటీ ద్వారా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ముందుగా, ఉప సర్పంచ్ గున్నం సుశీల, సర్పంచ్ సృజన, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మండల నాయకులు, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, ఆనంగి రమణయ్య, దేగ మధు యాదవ్, బండారు సత్యనారాయణ, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, గువ్వల కృష్ణారెడ్డి, ఎస్.కె ఖాజావలి, వసంతరావు, జయలక్ష్మి, దాట్ల కృష్ణారెడ్డి , దాట్ల రమేష్, చిన్న రాఘవరెడ్డి, ఇతర నాయకులు అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిడిపిఓ పద్మజా కుమారి, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందడుగు

- ఏజెన్సీలో వెదురుతో తయారు చేసే హస్తకళలకు ప్రోత్సాహం

- రంపచోడవరం గిరిజన గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో హస్తకళలను అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. గురువారం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ రాజశేఖర్ రెడ్డితో కలిసి అరకు పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గం సువర్లపాడు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నివశిస్తున్న దాదాపు 40 కుటుంబాలు తయారు చేసిన వెదురు ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న గిరిజనులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురుతో తయారు చేసిన వస్తువులకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎంతో ఇష్టమైన ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించి, గిరిజనులు తయారు చేసిన హస్తకళలను పరిశీలించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదలను ధనవంతులను చేసేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన పి4 విధానం తరహాలోనే ఓ సరికొత్త విధానాన్ని హస్తకళల అభివృద్ధిలోనూ ప్రవేశపెట్టబోతున్నామన్నారు. ప్రొటెక్షన్, ప్రొడక్షన్, ప్రమోషన్, ప్రాఫిట్ అనే ఈ నాలుగు విధానాలను అమల్లోకి తీసుకురానున్నామన్నారు. హస్తకళలు అంతరించకుండా కాపాడుకోవడం (ప్రొటెక్షన్), హస్త కళాకారులకు ముడిసరుకును అందించి ఉత్పత్తులను పెంచడం (ప్రొడక్షన్), రాష్ట్ర హస్తకళాఖండాలను ఖండాంతరాలు దాటేలా, వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా ప్రచారం చేయడం (ప్రమోషన్), తయారు చేసిన ఉత్పత్తులకు ఆదాయం వచ్చేలా చేయడం (ప్రాఫిట్) అనే నాలుగు విధానాలను అవలంభించబోతున్నామన్నారు. మరీ ముఖ్యంగా ఆ విధానాన్ని సువర్లపాడులో ఉన్న వెదురు ఉత్పత్తులకు కూడా విస్తరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హస్తకళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఎక్కడికెళ్లినా జ్ఞాపికలుగా హస్తకళా ఖండాలనే ఆయన అందజేస్తూ కళకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తకళల ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకొని హస్త కళాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా లోకల్ టూ గ్లోబల్, మేక్ ఇన్ ఇండియా అంటూ ఎన్నో ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతకు ముందు ఆయన గ్రామంలో వెదురుతో తయారు చేసిన సోఫాలు, పూజా సామాగ్రి, కాఫీ కప్పులు, వాటర్ బాటిళ్లు, అలంకరణ వస్తువులను పరిశీలించి... కళాకారులను అభినందించారు.



# సాగునీటికి ప్రశ్నార్థకంగా మారిన తొలుకులగెడ్డ రిజర్వాయర్

నాలుగేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని చెక్ డాం గేట్లు ఆందోళన చెందుతున్న రైతులు

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 19 (అఖండ భూమి న్యూస్):** నాలుగేళ్లుగా చుట్టు బంధ గ్రామంలో గల తొలుకుల గెడ్డ రిజర్వాయర్ మరమ్మతులకు నోచుకోక రెండు వందల ఎకరాల్లో సాగుచేసే రైతులు పంటలు పండించుకునేందుకు నీరు అందక ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ చుట్టు బంధలో ఉన్న తోలుకులగెడ్డ రిజర్వాయర్ ఏళ్ల తరబడి ఉంది. ఈ రిజర్వాయర్ పై వలసంపేట, భీమవరం, చుట్టు బంద, రిట్టమానుపాలెం తదితర గ్రామాలు రైతులు సుమారుగా 200 ఎకరాలు పైగా వరి, మిరప, వంగ, పత్తి, టమాట, సాగు చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో సాగు చేసుకునే రైతులకు ఈ రిజర్వాయర్ రైతులకు ఎంతగానో ఉపయోగపడేది. నాలుగేళ్లుగా ఈ రిజర్వాయర్, రెండు చెక్ డాములు మరమ్మతులకు గుర్రై రిజర్వాయర్లో నీరు పంట కాలువలకు వెళ్లే పరిస్థితి లేదు. దీనికి తోడుగా పంట కాలువలు కూడా ఏళ్ల తరబడి పూడిక తీతలు తీయకపోవడం తో పలుచోట్ల కాలువలు గండి కొట్టి అధ్వానంగా మారిందని రైతులు అంటున్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత ఇరిగేషన్, ఉపాధి హామీ అధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ రిజర్వాయర్ ఉన్నప్పటికీ అలంకారప్రాయంగా తప్ప వర్షాభావంతోనే పంటలను సాగు చేసుకోవలసిన పరిస్థితులు వచ్చాయని రైతులు అంటున్నారు. అతివృష్టి అనావృష్టితో పంటలకు భారీ నష్టాలు వచ్చే పరిస్థితులు ఎదుర్కొంటున్నామన్నారు. అదే రిజర్వాయర్ వినియోగంలో ఉంటే నష్టాలు వచ్చినప్పుడు ఈ నీరు వాడుకొని లాభాల బాటలో ఉంటామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెక్ డాములు మరమ్మత్తులు, పంట కాలువలు పూడికతీతలు చేపట్టాలని రైతులు రుత్తల రామకృష్ణ, మల్లేశ్వరరావు, గోవింద, కోరుతున్నారు.

## “ ప్రజా దర్బార్ “ నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయకజగదీశ్వరిలి అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి, రోడ్డు సౌకర్యం తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## దివంగత పశువైద్యుడు డాక్టర్ ఈదల శ్రీనివాస్ చౌదరి కు ఘన నివాళులు



**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పినపళ్ల పశు వైద్యాధికారి ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరికి జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆలమూరులో శనివారం స్వర్గీయ ఈదల శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన సంస్మరణ సభలో పలువురు అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.నివాళ్ళుఅర్పించిన వారిలో జిల్లా పశు సంవర్ధక శాఖ డిహెచ్వొ కె. వెంకట్రావు, తాడేపల్లిగూడెం డిప్యూటీ డైరెక్టర్ ఎల్ కె. సుధాకర్, డీడీ జొన్నాడ సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్స్ ఓ రామకృష్ణ, ఎల్ అనిత, వైద్యాధికారులు మోటూరి రామారావు, భాను ప్రసాద్, విజయ కుమార్, విజయబాబు, సందీప్ రెడ్డి, వీర్రాజు, అక్కి నాయుడు, జివివి సత్యనారాయణ, సాంబమూర్తి, కిషోర్, సూర్యనారాయణమూర్తి, తిరుమల రాజా తదితరులు పాల్గొన్నారు.

## నూరేళ్లు బతికేలా పెదబొండపల్లి గ్రామ ప్రజలు పరిశుభ్రతతో సాగాలి

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.



**పార్వతీపురం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామంలో శనివారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి గ్రామస్తులతో మాట్లాడి స్వచ్ఛభారత్ ఆవశ్యకతను వివరించారు. తడి చెత్త పొడి చెత్తను విభజించి బండికి అప్పగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు, ఆరోగ్యాలను కాపాడుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. స్వచ్ఛ కార్మికులను సత్కరించిన ఎమ్మెల్యే వారు ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు. అలాగే స్థానికులతో కలిసి పరిసరాలను పరిశుభ్రపరిచారు. అనంతరం మాట్లాడుతూ పెదబొండపల్లి ప్రజలు నిండు నూరేళ్ల బ్రతికేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకుని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో పెద బొండపల్లి గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందని, పరిశుభ్రతలోను ఆ ఒరవడిని కొనసాగించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలు విరివిగా అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను సుందరంగా తీర్చుకుందామని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ దినేష్ గుప్తా, డిఆర్డిఓ, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్.



**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో ప్రకాష్ బాబు,ఎంపీడీవో ఏ రాజు,ఎంఈఓ,కార్యాలయం సిబ్బంది పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దామని, ప్లాస్టిక్ ను నిషేధిద్దామని వారు అన్నారు.నెలలో మూడో శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ జరిగినది.

## ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి

డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.



**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):** ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించవలసిన బాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అన్నారు. జేఈఈ అడ్వాన్స్ పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ముంబై ఐఐటి యూనివర్సిటీలో సీటు సాధించిన ఆలమూరు మండలం సంధిపూడి గ్రామానికి చెందిన తోట వెంకట రాజు ను ఆలమూరులో శనివారం మండల కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇటువంటి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తే వీరు ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఎంతో మేలు చేస్తారని పలువురు కొనియాడారు. కాపు సంఘం ఆధ్వర్యంలో సత్కరించి కాపు సంఘం నాయకులు రూ.32,000లు నగదును ప్రోత్సాహంగా వెంకటరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు రామానుజుల శేషగిరిరావు,అధ్యక్షుడు చల్లా నానాజీ,సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు,జాయింట్ సెక్రటరీ శిరిగినీడి పట్టాభి,ఆలమూరు ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం,నాయకులు చల్లా భూషణం,చిన్నం హరిబాబు, అడప శ్రీనివాస్, చల్లా వెంకటేశ్వరరావు, డిపి.రావు, చల్లా ప్రభ, సామంతుల నాని, గంధం మురళి, వెంపల సత్తిబాబు, శ్రీపతి సూర్యనారాయణ, శ్రీపతి వీర్రాజు, గంటా వీర్రాజు,జిన్నా ధనభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ షాప్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే



**కావలిజూలై 19 (అఖండ భూమి న్యూస్):** కావలి పట్టణం వైకుంఠపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన చికెన్ షాప్(క్వాలిటీ కట్స్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా నిర్మించిన చికెన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి . కావలి పట్టణ ప్రజలకు నాణ్యమైన చికెన్,మటన్, ఫిష్ ను సప్లై చేయాలని కస్టమర్ మనసును గెలుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.. షాపు ఓపెనింగ్ కి వచ్చిన ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు...ఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు,వైకుంఠపురం టిడిపి నాయకులు కార్యకర్తలు కావ్య అభిమానులు భారీగా పాల్గొన్నారు..

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో రాపూరు ఎస్సై వెంకట రాజేష్



**రాపూర్ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** రాపూరు సమస్త జీవరాశికి, పర్యావరణానికి పెనుముప్పు లా మారిన ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాపూరు ఎస్సై వెంకట రాజేష్ పిలుపునిచ్చారు... శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా రాపూరు పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తన సిబ్బందితో కలసి తొలగించారు.. ఈ సందర్భంగా ఎస్సై వెంకట రాజేష్ మాట్లాడుతూ ప్రపంచానికి సవాలుగా మారిన ప్లాస్టిక్ వాడకం లేకుండా ఇతర పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని సూచించారు. రేపటి తరానికి ప్లాస్టిక్ రహిత ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.... ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, సురేష్ , రమేష్ సిబ్బంది పాల్గొన్నారు...

## పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించిన అబ్దుల్ అజీజ్.

స్థిరమైన ఆదాయం పెంచే విధంగా అభివృద్ధి కి చర్యలు.



**నెల్లూరు జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించారు. ముందుగా విజయవాడ లోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల ముసాఫిర్ ఖానా ను పరిశీలించారు. అక్కడి పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఆదాయం పెరిగే విధంగా తీసుకోవాల్సిన చర్యలను సూచించి తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామంలోని 3.21 ఎకరాల వక్ఫ్ భూమిని పరిశీలించారు. ప్రస్తుతం అందులో 1.4 ఎకరాల భూమి ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, స్థానిక ప్రాధాన్యం మరియు భవిష్యత్తు అవకాశాలు దృష్టిలో పెట్టుకొని సదరు భూమి నందు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించామని, వక్ఫ్ బోర్డ్ కు స్థిరమైన ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారితో పాటు వక్ఫ్ బోర్డ్ సభ్యులు అక్రమ్, సీఈవో మొహమ్మద్ అలీ, వక్ఫ్ బోర్డ్ అధికారులు, మాజీ కార్పొరేటర్ ఫతాఉల్లా ఉన్నారు.

## ఆళ్ల బాబులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన కిర్లంపూడి హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ల బాబులు అల్లుడు ఆడారి అశోక్ ఇటీవల మృతి చెందడంతో శనివారం జగపతినగరంలోని బాబులు గారి స్వగృహానికి వెళ్లి అశోక్ చిత్రపటానికి నివాళులర్పించి ఆళ్ల బాబులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, చదరం చంటిబాబు, కుర్ల చినబాబు, తూము కుమార్, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, కాళ్ల వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ, ఆడారి నానాజీ, కాళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 19 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నడింపాలెం , బట్ట పనుకుల పంచాయతీకార్యదర్శిలు శ్యాం కుమారి సంతోషి లక్ష్మి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నడిం పాలెం, బట్టపనుకుల గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమని అన్నారు దీనిలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ప్రతి ఒక్కరు ఉంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాంటప్పుడే ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ గ్రామ కమిటీ టిడిపిఅధ్యక్షుడు ఆమూరు రంజిత్ కుమార్ పిసా కమిటీ కార్యదర్శి కడుతూరి సాయి రమణ అంగన్వాడి సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మంబాపూర్ అలీ అబ్బాస్ జాతరలో పాల్గొన్న పృథ్వీరాజ్





**పటాన్చెరువు కాంసెన్సీ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఘనంగా జరిగే అలీ అబ్బాస్ జాతర మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. జాతరలో పీర్లను మొదలుపెట్టినటువంటి రాజా గౌడ్ గారి సమక్షంలో దర్శనం చేసుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజా గౌడ్ గారు అక్కడి గుడి ప్రాముఖ్యతను వివరించారు. తర్వాత తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గారు మరియు మాజీ ఉప సర్పంచ్ దయానంద్ గారు, యువత పాల్గొని పృథ్వీరాజ్ గారికి సన్మానం చేశారు.

## రైస్ మిల్లర్లు సహకరించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** సి ఎమ్ ఆర్.. నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు రైస్ మిల్లర్లు సహకరించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రబీ 2023-24 %జవీ=% డెలివరీ, సంబంధించి నర్సాపూర్ లోని సాయి కృష్ణ రైస్ మిల్లు నందు జిల్లా పౌరసరఫరాల అధికారి . నిత్యానందం , అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ యమ్. డి . అబ్దుల్ నిసార్ తో కలిసి సీఎంఆర్ పెండింగ్ పై పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ (యాసంగి) 2023-24 సీజన్ కు సంబంధించి జిల్లా లోని 67 వరి మిల్లులకు 2,52,013 మెట్రిక్ టన్నుల ధ్యానాన్ని కెటాయించడం జరిగింది. ఇందుకు గాను మిల్లెర్లు 1,70,791 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 1,64,826 మెట్రిక్ టన్నుల బియ్యం, (96.51%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 5,965 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో అనగ 27.07.2025 తేదీ లోపాల డెలివరీ చేయాలన్నారు. లేనిచో సదరు మిల్లులపై చర్యలు తప్పవన్నారు. మరియు రైస్ మిల్లర్ యజమానులు.. సివిల్ సప్లై అధికారులు సమన్వయము గా పని చేసి నిర్నిత గడువు లోగ సీఎం ను డెలివరీ చేయలి సిందిగ అధేశించారు

# కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట..!

నియోజకవర్గంలో తల్లికి వందనం ద్వారా 32,749 మంది తల్లులకు లబ్ది..!

**జలదంకి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని జలదంకి మండలం చామదల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మండలం, మరియు గ్రామ నాయకత్వంలో, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారధ్యంలో, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం మరియు వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన అనుభవ రాహిత్యంతో సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న వాలంటరీ వ్యవస్థను రద్దు చేసినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం మరియు పంచాయతీ సిబ్బందితో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా తల్లులు ఖాతాలకు నేరుగా 13 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా ఒక్క విద్యార్థికి కాకుండా ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి 13,000 అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. నియోజకవర్గంలో 32,749 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తించిందని తెలిపారు. మీరు కాకుండా ఒకటవ తరగతి పదవ తరగతి చదివిన విద్యార్థులకు, వర్తించాల్సి ఉందన్నారు. వీరందరి తల్లుల ఖాతాలకు నేరుగా 13,000 వంతన జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 39,464 మందికి ప్రతినెల ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ లేకుండానే పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను నియోజకవర్గంలో ప్రతినెల ప్రభుత్వం ద్వారా 17 కోట్ల 64 లక్షల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అందజేయడం జరుగుతుందన్నారు. దీపం కనెక్షన్ ద్వారా నియోజకవర్గంలోని 42,383 మంది ఆడపడుచులకు ఏడాదిలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇవి కాకుండా ఈ నెల నుండి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పేరుతో మూడు విడతలుగా ఏడాదికి 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడత 6000 రెండో విడత 6000 మూడో విడత 8000 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లావ్యాప్తంగా తిరిగేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు.





# మీకు చేతులెలా వచ్చాయిరా..



తెల్లారి పోలానికి వెళ్లి కంటతడి పెట్టిన రైతులు...

**శేరిలింగంపల్లి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** అయ్యో.. ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులకు ఎంత కష్టం.. ఎంత నష్టం కలిగిందో చూడండి.. తెల్లారే సరికి పొలానికి వెళ్ళి చూసిన రైతులు షాక్ గురయ్యారు. ఎవరో గుర్తు తెలియని దుండగులు చేసిన పనికి రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు.. వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో అర్ధరాత్రి ముగ్గురు రైతులకు చెందిన మిర్చి నారు పై గుర్తు తెలియని దుండగులు గడ్డి మందు పిచికారి చేశారు.. సులానగర్ గ్రామంలో ముగ్గురు రైతులు కలసి తమ పొలంలో మిర్చి నారు వేసి పెంచుతున్నారు.. గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి నారుపై గడ్డి మందు పిచికారి చేయడంతో మిర్చి నారు మొత్తం కాలిపోయింది. అజ్మీర వీరన్న అనే రైతు 70 మిర్చి విత్తనాల ప్యాకెట్లు. అజ్మీరా హటియా 80 ప్యాకెట్లు. కందుకూరి రాములు 50 మిర్చి ప్యాకెట్లు కలిసి ఒకే దగ్గర విత్తనాల నారు పోశారు.. 15 రోజులు కావడంతో పోసిన విత్తనాలు మొత్తం మంచిగా రెండు ఇంచుల మేర మొలకవేత్తడంతో సంతోషపడ్డారు. చేతికి అందుతున్న సమయంలో రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి. నీళ్లు చల్లడానికి పంట చేనుకు వెళ్లి చూడగా మొత్తం మాడిపోయి కనిపించాయి..

**వీడియో చూడండి..**

నిన్నటి వరకు పచ్చగా ఏపుగా పెరిగి కనిపించిన మర్చి పైరు మొత్తం ఎండి పోయింది. ఇది చూసి రైతులు లబోదిబోమంటూ కన్నీరు పెట్టుకున్నారు.. గడ్డి మందు చల్లినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని వేసిన నారుని పరిశీలించి రైతుల ద్వారా కంప్లైంట్ తీసుకొని గుర్తుతెలియని వ్యక్తుల కోసం విచారణ చేపట్టారు. రెండు లక్షల రూపాయలు విలువచేసే మిర్చి ప్యాకెట్లు కొనుగోలు చేసి నారు పోసామని.. నారు మొలిచేసరికి గుర్తు తెలియని వారు గడ్డి మందు పోసి కాలిపోయేలా చేశారని రైతులు వాపోయారు. దుండగులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని.. ఇప్పటివరకు ఖర్చు చేసిన డబ్బులను ఇప్పించాలని కోరారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# మళ్లీ నగరాన్ని కమ్మేస్తున్న నల్లటి మేఘాలు - భారీ వర్షసూచన

విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి...

లింగంపల్లి, చందానగర్ ఏ బ్రిడ్జిలలో నిలిచిపోయిన నీటిని తొలగించాలి...

**శేరిలింగంపల్లి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** కే బి. రాజు, హైదరాబాద్ నగరంపై మళ్లీ మేఘాలు కమ్ముకుంటున్నాయి. మరో గంటలో గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు మియాపూర్, ఆర్సీపురం, బీరంగుడా, శేరిలింగంపల్లి, హయత్‌నగర్, చాంద్రాయణగుట్ట, బాలాపూర్, శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2:30 తర్వాత వర్షపాతం ప్రారంభమయ్యే అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో..



జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరవాసులు జాగ్రత్తలు తీసుకోవాలి సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు, ట్రాఫిక్ బాగా ఉండే ప్రాంతాల్లో ప్రయాణించేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. అవసరమైతే జిహెచ్ఎంసి హెల్ప్‌లైన్ - 040-21111111 లేదా 9000113667 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

**శేరిలింగంపల్లి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం...**

వర్షాలు పడుతుండడంతో శేర్లింగంపల్లి విద్యుత్ సిబ్బంది విద్యుత్ నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, అసలే వర్షాకాలం చీకటి కమ్ముకుని ఉండటంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు, ఎలాంటి సందర్భంలోనూ విద్యుత్ అధికారులు చర్యలు తీసుకొని విద్యుత్తుకు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు హెల్పర్లు ఏఈ ఇంజనీర్ డిఈ పర్యవేక్షణ జరపాలని ప్రజలు కోరుతున్నారు, ఫోన్ చేసినప్పుడు ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు,

# సైబరాబాద్ జెటి భారీ వర్షపాతం

సిపి వాటర్‌లాగింగ్, ట్రాఫిక్ రద్దీ పాయింట్లను తనిఖీ చేస్తుంది..

**శేరిలింగంపల్లి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** సాయంత్రం భారీ వర్షపాతం దృష్ట్యా, సైబరాబాద్‌లోని అనేక కీలక ప్రాంతాలు తీవ్రమైన వాటర్‌లాగింగ్,ట్రాఫిక్ రద్దీని తనిఖీ చేశారు, ప్రయాణికుల ఉద్యమానికి అంతరాయం కలిగిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.పరిస్థితిని తక్షణమే తెలుసుకున్న సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ ఐపిఎస్ డాక్టర్ గజారావు భూపల్, మైదానంలో పరిస్థితిని అంచనా వేయడానికి స్విఫ్ట్ ప్రతిస్పందన చర్యలను సమన్వయం చేయడానికి ప్రధాన ట్రాఫిక్ అడ్డంకి ప్రదేశాలలో క్షేత్ర తనిఖీలను నిర్వహించారు.ఈ తనిఖీ కొండపూర్, బొటానికల్ గార్డెన్, రాడిసన్ జంక్షన్, గచిబౌలి సిగ్నల్, కొతాగుడా, ఐకెఇఎ జంక్షన్ సైబర్ టవర్లలోని టయోటా షోరూమ్ ప్రాంతం వంటి క్లిష్టమైన ట్రాఫిక్ జోన్లను కలిగి ఉంది, ఇవి ట్రాఫిక్ అంతరాయాలకు దారితీసే నీరు చేరడం వల్ల ప్రభావితమయ్యాయి. సందర్శన సమయంలో, జె టి. సిపి హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులతో పర్యవేక్షించి, సమన్వయం చేసింది, ట్రాఫిక్ పోలీసులు పౌర అధికారులను తక్షణ డీవెటరింగ్ కార్యకలాపాలను చేపట్టాలని, ట్రాఫిక్ ఉద్యమాన్ని నియంత్రించడానికి ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి సూచించారు, ఆన్-గ్రౌండ్ తనిఖీతో పాటు, జట్ సిపి సైబరాబాద్ ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిజ-సమయ పరిస్థితిని కూడా పర్యవేక్షించింది, అభివృద్ధి చెందుతున్న సమస్యలకు సకాలంలో ప్రతిస్పందనను నిర్ధారిస్తుంది. డాక్టర్ గజారావు భూపల్ తో పాటు డిసిపి ట్రాఫిక్ మాధపూర్ సాయి మనోహర్, ఎసిపి ట్రాఫిక్ మాధపూర్ కెమాధపూర్ డివిజన్ యొక్క ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు చంద్రశేకర్ రెడ్డి, హైడ్రా జిహెచ్ఎంసికి చెందిన సీనియర్ అధికారులు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో అధికారులతో సహకరించాలని అధికారిక ఛానెళ్ల ద్వారా జారీ చేసిన ట్రాఫిక్ సలహాదారులను అనుసరించాలని సైబరాబాద్ పోలీసులు ప్రజలను కోరారు.



## సంగారెడ్డి జిల్లా, కంది, ఐఐటీ హైదరాబాద్ లో నేడు జరిగే 14వ స్నాతకోత్సవ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా, కంది, ఐఐటీ హైదరాబాద్ లో నేడు జరిగే 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.

## శ్రీశ్రీశ్రీ నల్లగండ్ల పోచమ్మ బోనాలకు సామాజిక సేవ రత్న బేరి రామచందర్ యాదవ్ కు ఆహ్వానం

**శేరిలింగంపల్లి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** , కే బి రాజు. శేరిలింగంపల్లి,నల్లగండ్ల ఫ్లై ఓవర్ దగ్గర శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ను రాజా, కొండా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నల్లగండ్ల పోచమ్మ తల్లి కృపాకటాక్షాలు అందరిపైనా ఉండాలని అందరిని చల్లగా చూడాలన్నారు. భక్తులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండా రాజా పవన్ హేమంత్ నరి చింటూ వంశీ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీ డివిజనులో వరద నీటిని పర్యవేక్షించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**జూలై 19 (అఖండ భూమి న్యూస్):** కురుస్తున్న భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని పలుచోట్ల వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పలు కాలనీలలో పర్యటించి జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరదనీటిని తొలగించి వేయడం జరిగింది,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిన్న కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీరుని వెంటనే సిబ్బందితో తొలగించడం జరిగిందన్నారు. ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరిగిందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, కార్పొరేటర్ కార్యాలయానికి సంప్రదించాలని తెలియచేశారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియ చేశారు. ఈ పర్యవేక్షణలోయువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జనార్దన్, గోపాల్, కైసర్, సుధాకర, మోజెస్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 20-07-2025

# స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధం





రామడుగు లక్ష్మణ్

సిపిఐ జిల్లా కార్యదర్శి

సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారి

వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించిన

సిపిఐ మండల నాయకులు

**బెల్లంపల్లి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సీపీఐ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ..రాబోయే అటువంటి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వారు కోరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అదేవిధంగా గత నెల జూన్ 21,22వ తేదీలలో జరిగిన జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి వివరించారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీని అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు అన్ని కోర్సులను అందుబాటులోకి తేవాలని,నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని,బస్ డిపో ఏర్పాటు చేయాలని,పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని,పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని,నూతన బొగ్గు బావలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి జిల్లాకు తాగునీరు,సాగునీరు అందించాలని,కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని,బెల్లంపల్లి నియోజకవర్గానికి గోదావరి నీరు సరఫరా చేసి ఇంటింటికి మంచినీరు ఇవ్వాలని, అసెంబ్లీ తీర్మానం ప్రకారం స్థానిక సంస్థలలో బిసి సమాజానికి 42% సీట్లు విధిగా అన్ని పార్టీలు కేటాయిస్తూ సంబంధిత జీవోను తీసుకురావాలని బెల్లంపల్లి రూరల్ లో ఉన్న అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీరును ప్రతిరోజు ఇంటింటికి అందించాలి,ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచుతూ అందరికీ పని కల్పించాలి ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం,మండల కార్యవర్గ సభ్యులు,గోమాస గంగారాం,సహదేవ్ రావు,బుడిమే వెంకటేష్,కందుల సుదర్శన్,మేకల తిరుపతి,కళాని భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# శ్రీదుర్గ భవాని మాత ఆశీర్వాదం పొందిన- శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సదాశివపేట్

**జూలై 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీ దుర్గా భవాని మాత ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందదాయకం- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆషాడ మాసం పునస్కరించుకొని శ్రీ దుర్గా భవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రతి సంవత్సరం 140 కులాల వారిని కలుపుకొని నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు ప్రతి సంవత్సరం దుర్గ భవాని అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొంది అన్ని కులాల వారితో మమేకమై ఉత్సవ జాతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇట్టి తరుణంలో సదాశివపేట పట్టణ మరియు మండల ప్రజలు ఎంతో ఆనందదాయకంగా శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారితో కలిసి దుర్గా భవాని జాతర సంబరాలు జరుపుకుంటారు. ఈ యొక్క దుర్గా భవాని జాతర కార్యక్రమంలో భాగంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారితో కలిసి శ్రీ దుర్గా భవాని జాతర వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా అనాది కాలం నుండి, పూర్వీకుల నుండి మహిమగల అమ్మగా పేరుపొందిన శ్రీ దుర్గా భవాని మాత భక్తుల కోరికలు తీర్చటం మరియు అమ్మను నమ్ముకున్న భక్తులను కాపాడుకోవడం, సుఖ సంతోషాలుగా ఉండే విధంగా చూడడం సదాశివపేట పట్టణ శ్రీ దుర్గా భవాని మాత ఆలయం యొక్క ప్రత్యేకత అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాడాకుల కుమార్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు( చిరంజీవి), కోవూరి శంకర్ గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ అరుణ్ కుమార్ గారు, మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్ గారు, మాజీ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం గారు, మాజీ కౌన్సిలర్ గుండ్ల రవి, సదాశివపేట పట్టణ మరియు మండల నాయకులు సిద్ధన్న, రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మోట్లకుంట



రవి, రాఘవేందర్, శ్రీకాంత్ గౌడ్, బిట్ల ప్రేమ్ కుమార్, తుకారం, ఎండి లతీఫ్, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర వాసులకు బిగ్ అలర్ట్.. 20, 21 తేదీల్లో ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు.. ప్రత్యామ్నాయ మార్గాలు ఇవే

**రంగారెడ్డి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** నగరంలో బోనాల వేడుకల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు, ఈ నెల 20, 21 తేదీల్లో ఈ ట్రాఫిక్ ఆంక్షల్లో అమల్లో ఉంటాయని చెప్పారు. సింహవాహిని మహంకాళి లాల్ దర్వాజా ఆలయంలో ఈనెల 21వ తేదీన నిర్వహించే బోనాల సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ఆలయ పరిసరాల్లో సాధారణ వాహనాలకు అనుమతి ఉండదని తెలిపారు. ఇంజన్ బౌలి, ఫలక్ నుమా వైపు నుంచి అలియాబాద్ వైపునకు వచ్చే వాహనాలను న్యూ షంషేర్ గంజ్ నుంచి గోశాల, మిస్రీగంజ్ వైపునకు మళ్లిస్తారు. మహబూబ్ నగర్ క్రాస్ రోడ్డు నుంచి అలియాబాద్ వైపునకు వచ్చే వాహనాలను ఇంజన్ బౌలి నుంచి జహనుమా, గోశాల వైపునకు డైవర్ట్ చేస్తారు. నాగులచింత, సుధాటాకీస్ వైపు నుంచి లాల్ దర్వాజా వైపునకు వచ్చే వాహనాలను గౌలిపురా వైపునకు మళ్లిస్తారు. చార్మినార్ వైపు నుంచి




నల్లచింత వైపునకు వచ్చే వాహనాలను హరిబౌలి, ఓల్గా హోటల్ వైపునకు మళ్లిస్తారు. ఇవేకాక.. పలు రూట్లలో ట్రాఫిక్ డైవర్ట్ చేస్తామని జోయల్ డేవిస్ తెలిపారు.పార్కింగ్ ప్రాంతాలు.. సింహవాహిని మహంకాళి లాల్ దర్వాజా ఆలయంలో జరిగే బోనాల వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తుల వాహనాలను నిలిపేందుకు ప్రత్యేక స్థలాలను కేటాయించారు. షాలిబండ ప్రధాన రోడ్ పై, ఆర్యవైశ్య మందిర్, వీడీపీ స్కూల్ గ్రౌండ్, మిత్రా స్పోర్ట్స్ క్లబ్, చార్మినార్ బస్ టర్మినల్, ఢిల్లీ గేట్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అంబర్ పేట్ మహంకాళి ఆలయ పరిసరాల్లో 20వ తేదీ ఉదయం 6గంటల నుంచి 22వ తేదీ ఉదయం 6గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. ఉప్పల్ నుంచి చాదర్ ఘాట్, ఎంజీబీఎస్ వైపునకు వెళ్లే భారీ వాహనాలు, సిటీ బస్సులు, ఆర్టీసీ బస్సులను అంబర్ పేట ఫ్లై ఓవర్ పైనుంచి పంపుతారు. ఆలయానికి వెళ్లే భక్తులను గాంధీ విగ్రహం - అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ గ్రౌండ్ వైపు ఉన్న ఫ్లైఓవర్ కింద అనుమతించి, వారి వాహనాలను గ్రౌండ్ లోపల పార్క్ చేస్తారు. 6వ నంబర్ జంక్షన్, మూసారంబాగ్ వైపు వెళ్లే ప్రయాణికులను సీపీఎల్ అంబర్‌పేట్ - సల్దానా గేట్ వైపు అంబర్‌పేట్ 'టి' జంక్షన్, అలీ కేఫ్ క్రాస్‌రోడ్స్ రోడ్ల వైపు మళ్లిస్తారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి







రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య..

ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ నాయక్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.



# శ్రీ చైతన్యలో బోనాలు

-అమ్మవారు, పోతరాజుల వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఎల్ కేజీ విద్యార్థులు బోనాల పండుగను నిర్వహించారు. పాఠశాలలో ఎల్ కేజీ చదువుతున్న చిన్నారి విద్యార్థులు అమ్మవారు, పోతరాజుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. బోనాల పండుగ నిర్వహించి విద్యార్థులు అమ్మవారిని పూజించారు. ఆషాడ మాసంలో గ్రామదేవతలైన అమ్మవార్లకు ప్రజలు భక్తిశ్రద్ధలతో కొలుస్తారని టీపీటీ కోఆర్డినేటర్, ఇన్చార్జి శ్రీవిద్య చెప్పారు. బోనాల విశిష్టత, సాంప్రదాయం గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారి విద్యార్థులు వివిధ రకాల దుస్తులు వేసుకొని వచ్చి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారిని కొలవడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రవళిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# "వాన కురవాలె.. రైతు మురవాలే"

-ఆందోళనలో రైతన్నలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, వర్షాకాలం మొదలై నెల 15 రోజులు గడుస్తోంది. ఏరువాక ప్రారంభమైన ఇప్పటివరకు భారీ వర్షం పడలేదు. ఈ ఏడాది నైరుతి పవనాలు ఆశాజనకంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమైంది. ముందే తీపి కబురు రావడంతో హలాలు కదిలించారు. ప్రాజెక్టులు, చెరువులు, బోర్ల కింద నార్లు పోశారు. వేయవలసినంత ఆరుతడి విత్తనం విత్తేశారు. అయినప్పటికీ ఇంకా సాధారణ వర్షాలే కురుస్తుండడంతో వానాకాలం సాగుపై కలవరం మొదలైంది.

**"-వరద కోసం వాగులు.. వంకలు**

ఎగువన నిజాంసాగర్, దిగువన ఎస్సారెస్పీలోకి వరద రాలేదు. వాగులు, వంకలు పారిన దాఖలాలు లేవు. గోదావరి, మంజీరా బోసిపోతున్నాయి.

**-అల్పపీడనాలపైనే ఆశలు**

అల్పపీడనాలతో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రతివారం కనీసం 40-50 మిల్లీమీటర్ల వానలు పడితేనే వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో నీటి నిలువలు చూశాకే నాట్లు మొదలుపెట్టాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,



**శేరిలింగంపల్లి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా డ్రైనేజీ లైన్ల ఏర్పాటుతోపాటు కొత్తగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు, విద్యుత్ దీపాలు,3 ఫేస్ కరెంట్ సమస్యలను వివరించారు, వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పాశం రాజు యాదావ్, రాజు, యాదయ్య, కృష్ణ, అజీమ్, సురేష్, ముబీన్, వినోద్, వినయ్, అజామ్, అజ్జు, సాయి, రాజు, చైతన్య, చిన్నబాబు, టీం అబోడ్ అపార్ట్మెంట్ కమిటీ మెంబర్స్, ఎస్ జి టవర్స్ కమిటీ మెంబర్స్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం బోనాల పండుగ సెలవు దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో నిర్వహించే.ప్రజావాణి రద్దు



**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** జూలై 21 సోమవారం బోనాల పండుగ సెలవు దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో నిర్వహించే.ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినంగా ఉన్నందున ప్రభుత్వ కార్యాలయాలు ఉండవని ,వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈనెల 21 సోమవారం ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉన్నందున అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని తెలియజేస్తూ, ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి 21 సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సహకరించాలన్నారు

# రక్తదానం చేసేవారికి క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం తక్కువ

- తలసేమియా చిన్నారికి రక్తదానం.

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రవీన్ (7) కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ సాయి కృష్ణ సహకారంతో తెలంగాణ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న బట్టు తిరుపతి రక్త దానం చేసి చిన్నారి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేసే వారికి క్యాన్సర్ మరియు గుండె పోటు, కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని,రక్తదానం చేసే వారికి కొత్త రక్త కణాలు ఉత్పత్తి కావడం జరుగుతుందని అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడి కావడం జరిగిందని కావున ప్రతి ఒక్కరూ సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఒకప్పుడు రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే అని నేటి పరిస్థితుల్లో రక్తదానం చేయడం అంటే మన ప్రాణాలను కాపాడుకోవడమే నే భావనను సమాజంలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత బట్టు తిరుపతికి అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎల్లంల



**మోటకొండూర్ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరిజిల్లా మోట కొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి శనివారం నాడు బిక్షపతి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, ఓర్సు యాదగిరి, పంతుల భూపాల్, మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎకు సంతోష్ రెడ్డి, కళ్లెం నరసింహా, బిక్షపతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

ఆదివారం 20-07-2025

# హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు







యస్ రాయవరం.....

విలేఖరి హత్యకు పథకం పన్ని సుఫారీ ఇచ్చిన మహిళ.

హెూం మంత్రి నియోజకవర్గం అడ్డురోడ్డులో ఘటన.

**జూలై 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం అడ్డురోడ్డులో జరిగిన హత్యాయత్నం కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ఇంఛార్జ్ డిఎస్పీ బి. మోహనరావు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో స్థానిక విలేఖరులకు ఇచ్చిన సమాచారం మేరకు యస్ రాయవరం గ్రామానికి చెందిన మేడిశెట్టి నూకేశ్వరి అను ఆమెకు వివాహమై భర్తను వదిలేసి, కాకినాడ జిల్లా తుని వీరవరపేటకు చెందిన బర్రె పైడిరాజుతో సహజీవనం సాగిస్తుందన్నారు. నూకేశ్వరి మొదటి భర్తతో జరుగుతున్న తగాదాల విషయమై ఓ స్థానిక విలేఖరి వద్దకు సహాయం కొరకు రాగా ఆయన ఆమెకు సహాయం చేసినట్లు తెలిపారు. కొంతకాలం తర్వాత వీరిద్దరి మధ్య భేధాభిప్రాయం రావడంతో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారన్నారు. నూకేశ్వరి కుటుంబ వ్యవహారాలలో తలదూర్చి ఇబ్బందులు పెడుతున్నాడనే అపోహతో విలేఖరిని చంపేందుకు ముగ్గురు కిరాయి వ్యక్తులను లక్ష రూపాయలు సుఫారీకి మాట్లాడుకున్నారు. వారికి పదిహేను వందల రూపాయలు అడ్వాన్సు ఇచ్చి, విలేఖరి నివాసం ఉంటున్న అడ్డురోడ్డులో రెక్కీ నిర్వహించారన్నారు. ఈ నెల 11 వ తేదీ రాత్రి విలేఖరిని చంపేందుకు వచ్చిన తుని జ్యోతినగర్ కు చెందిన సాగర్ సామియేల్ అలియాస్ శ్యామ్, కేసరపూడి జనూ ప్రసాద్ ,రాయుడు రాజ్ కుమార్ అలియాస్ రాజాలు నూకేశ్వరి ఇచ్చిన సమాచారం మేరకు అడ్డురోడ్డు వచ్చి విలేఖరి అనుకుని కళ్యాణ మండపం వాచ్ మేన్ పై దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో వాచ్ మేన్ ఈగలపాటి నాగేశ్వరరావు తీవ్రగాయాల పాలవగా, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ధర్యాప్తు ప్రారంబించారన్నారు. విలేఖరిపై దాడి చేసి చంపేశాం మా కిరాయి మాకివ్వండని నూకేశ్వరిని ముద్దాయిలు అడగగా, కన్ఫర్మేషన్ కోసం మరల విలేఖరికి నూకేశ్వరి ఫోన్ చేయగా ఆయన సురక్షితంగా ఉన్నట్లు గుర్తించిందన్నారు. అసలు వ్యక్తిని చంపితేనే మీ కిరాయి మీకిస్తానని చెప్పడంతో శుక్రవారం మరల విలేఖరిని చంపేందుకు అడ్డురోడ్డు వచ్చే క్రమంలో పోలీసులు టెక్నాలజీ సహాయంతో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిచ్చిన సమాచారం మేరకు వారిని అరెస్టు చేసి వారి నుండి హత్య చేసేందుకు ఉపయోగించిన ఇనుపరాడ్డు, రెండు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈయన వెంట నక్కపల్లి రూరల్ సిఐ లొద్దు రామకృష్ణ, యస్ రాయవరం యస్ ఐ ఏ విభీషణరావు ఉన్నారు.

# " స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " ప్లాస్టిక్ ను నిషేధిద్దాం





**జూలై 19 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, అల్లవరం గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సర్పంచ్ శ్రీమతి బొమ్ము బాలవేణి గారి అధ్యక్షతన, జాయింట్ కలెక్టర్ శ్రీమతి టి. నిశాంతి గారు ముఖ్యాతిథిగా, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శ్రీమతి డి. శాంతలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి శ్రీ కర్నీడి ఎస్.వి.వి.ఎస్.మూర్తి, డివిజినల్ పంచాయతీ అధికారి శ్రీ పి. బొజ్జిరాజు, ఎంపీడీఓ శ్రీ బి. లక్ష్మణరావు, తహశీల్దార్ శ్రీ వి.వి.ఎల్. నరసింహారావు, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీ యు. నాగేంద్ర గారి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే నినాదంతో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు గ్రామ ప్రజలందరికీ అవగాహన కల్పించబడింది. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించబడింది.మార్కెట్ సెంటర్లో ఉన్న షాపులకు ప్లాస్టిక్ వినియోగ నిషేధంపై అవగాహన కల్పించబడింది. శ్రీ బండిగుప్తాపు పాండురంగ గారు మరియు శ్రీ రుద్రరాజు గోపాలకృష్ణ రాజు గారు గ్రామమంతా రూ.1,00,000 విలువైన జ్యూట్ బ్యాగులు రేషన్ కార్డు ఉన్న వారికి పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారు. శ్రీ కంకిపాటి గోపాలకృష్ణ గారు మరియు శ్రీ కంకిపాటి వీరబాబు గారు ఉపాధి హామీ కార్మికులకు స్టీల్ వాటర్ బాటిళ్ళు అందించారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి దాతలు తమ విరాళాలు విరివిగా అందించారు. ప్లాస్టిక్ వినియోగం నిషేధం పై దారళముగా వీరలములు ఇచ్చి ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నయంగా జ్యూట్ బ్యాగ్స్ , స్టీల్ వాటర్ బాటిల్స్ అందచేసిన దాతలకు జాయింట్ కలెక్టర్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ -2 శ్రీమతి ఎన్. మోనిక వరలక్ష్మి, అల్లవరం సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ కంకిపాటి గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎస్ . రాజమోహన్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, టీడీపీ నాయకులు శ్రీ రాచూరి రాంబాబు, జనసేన మండల ఉపాధ్యక్షులు శ్రీ కంకిపాటి వీరబాబు, జనసేన నాయకులు శ్రీ వి. సత్యం, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీ సుంకర సత్యసాయి బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా త్రిసభ్య కమిటీలు రైతులకు మేలైన సేవలు అందించాలి.





**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):** సహకార సంఘాల ద్వారా రైతులకు మేలైన సేవలందించే విధముగా త్రిసభ్య కమిటీలు పనిచేయాలని ఆలమూరు పిఏసిఎస్ త్రిసభ్య కమిటీకి మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం,కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ సూచించారు. ఆలమూరు పిఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా వంటిపల్లి సతీష్ కుమార్, సభ్యులుగా రామానుజుల కళ్యాణ్ సూర్య ప్రకాష్, గుడాల నాగ వెంకట్రావు నియమితులైన సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం,బండారు శ్రీనివాస్ లను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన ఏర్పాట్లను చేయాలని సూచించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చొప్పెల్ల పిఏసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు,చెముడులంక మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం,ఆలమూరు సహకార సంఘం సీఈవో బొబ్బా సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకులు బైరిశెట్టి రాంబాబు,నాగిరెడ్డి సత్యానందం,గుండుమళ్ళ రాంబాబు,అడబాల ఆదినారాయణ,అడబాల వీర్రాజు,కొత్తపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రప్పుశాలలో సుపరిపాలనతో తొలి అడుగు



**యర్రగొండపాలెం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు శనివారం యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో 44వ బూత్ సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజల జీవితాల్లో చోటుచేసుకున్న మార్పు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిట్టమల్ల బోర్రయ్య మాజీ డీలర్ దూదేకుల జాన్ దారా నాగేశ్వరరావు ముండ్ల దయాకర్, బీసీ సెల్ యువ నాయడుకు దూదేకుల నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా జీవి లలిత కుమారి





**జూలై 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా జీవి లలిత కుమారి శనివారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఈమె రాజమండ్రి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా పనిచేసినట్టు ఆమె తెలిపారు ఇప్పటివరకు ప్రిన్సిపల్ ఇంచార్జిగా రాజకుమారి చొల్లంగి బదిలీ అయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో నా వంతు పాత్ర పోషిస్తానని వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానన్నారు వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు మంచి పోషకాహారం వారి యొక్క ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యావంతులుగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ కు పూల గుచ్ఛంతో స్వాగతం పలకరు.

## యువతలో నైతిక చైతన్యం పెరగాలి

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షుడు షేక్ రియాజ్





**యర్రగొండపాలెం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** యువతలో నైతిక చైతన్యం పెరగాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్నారు. ఈ క్రమంలో స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నైతిక చైతన్యం పెంచడానికి ఈనెల 20వ తేది నుంచి 31వ తేది వరకు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందుకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఎంపిడివో బండారు శ్రీనివాసులు, ఎంఈవో పి ఆంజనేయులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం, స్క్రీన్ వ్యసనం, సైబర్ బులీయింగ్, బాధ్యతలేని జీవనశైలి వంటి సవాళ్లను ఎదుర్కొనేలా యువతను ప్రేరేపించడం ఈ ఉద్యమానికి ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఇస్లామిక్ విలువలతో పాటు సార్వత్రిక నైతికతను కూడా ఈ ప్రచారం ప్రోత్సహించనుందని అన్నారు. నైతిక సమగ్రత-నిజాయితీ, వినయం, పౌర బాధ్యతలపై అవగాహన, డిజిటల్ నైతికత-డేటా గోప్యత, తప్పుదారి పట్టించే సమాచారాన్ని అరికట్టడం, స్క్రీన్ వ్యసనం నివారణ,లైంగిక నైతికత-బాధ్యతాయుత ప్రవర్తన, ఇస్లామిక్ దృక్పథం, ఆర్థిక నైతికత- ధర్మోపేత ఆదాయ మార్గాలు, వడ్డీ (రీబా)పై విద్యార్థుల్లో అవగాహన కలిపించడం ఈ ఉద్యమం ఒక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు సఫియుల్లా, సభ్యులు నాసర్, ఇర్ఫాన్, నౌమాన్, మీరావలి, ఆరాఫత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో గంగవరం గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్



**రౌతులపూడి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం గంగవరం గ్రామంలో సమస్త జీవరాశికి, పర్యావరణానికి పెనుముప్పు లా మారిన ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గంగవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గంగవరం గ్రామంలో ప్రతి వీధి వీధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను తన సిబ్బందితో కలసి తొలగించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచానికి సవాలుగా మారిన ప్లాస్టిక్ వాడకం లేకుండా ఇతర పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని సూచించారు రేపటి తరానికి ప్లాస్టిక్ రహిత ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు సచివాలయ సిబ్బంది ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం పిలుపునిచ్చారు అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ మల్లిబాబు వెటర్నరీ అసిస్టెంట్ రాము ఏ ఎన్ ఎం అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆశా వర్కర్ మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం కేటాయింపులో ప్రత్తిపాటి ప్రత్యేక శ్రద్ధ చూపారు : బార్ అసోసియేషన్

ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా ప్రత్తిపాటిని సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు.



**చిలకలూరిపేట జూలై 19 (అఖండ భూమి న్యూస్):** కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ సమస్యను మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిష్కరించారని, కోర్టు భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయించారని స్థానిక బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలిపింది. శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిసిన అసోసియేషన్ సభ్యులు.. ఆయన్ని సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక కోర్టు భవనం నిర్మాణానికి సరైన స్థలంకావాలని తాము కోరిన వెంటనే ప్రత్తిపాటి స్పందించారని, వెంటనే అధికారులకు ఆదేశాలిచ్చారని సభ్యులు తెలిపారు. ఒకానొక సందర్భంలో ఆయనే స్వయంగా అధికారులతో కలిసి కొన్ని స్థలాలు పరిశీలించి, తమను కూడా చూడాలని చెప్పారన్నారు. ఎట్టకేలకు నరసరావుపేట రోడ్డులోని గంగమ్మ తల్లి దేవస్థానం పక్కన, సర్వేనెంబర్ 186లో గల 41 సెంట్ల ప్రభుత్వభూమిని కోర్టు భవనాల సముదాయ నిర్మాణానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియచేసినవారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.

## మంబాపూర్ అలీ అబ్బాస్ జాతరలో పాల్గొన్న పృథ్వీరాజ్





**పటాన్చెరువు కాంసెన్సీ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఘనంగా జరిగే అలీ అబ్బాస్ జాతర మహెూత్సవంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. జాతరలో పీర్లను మొదలుపెట్టినటువంటి రాజా గౌడ్ గారి సమక్షంలో దర్శనం చేసుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజా గౌడ్ గారు అక్కడి గుడి ప్రాముఖ్యతను వివరించారు. తర్వాత తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గారు మరియు మాజీ ఉప సర్పంచ్ దయానంద్ గారు, యువత పాల్గొని పృథ్వీరాజ్ గారికి సన్మానం చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర





**ఎస్ రాయవరం మండలం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ప్రతి నెల మూడవ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎస్. రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లి గ్రామానికి డి ఆర్ డి ఎ పి డి సచ్చి దేవి పాయకరావుపేట నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ హాజరై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై గ్రామంలో గల సభ్యులు అందరితో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుతామని ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రసంగించారు అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాల గూర్చి వివరించే నాటికను తిలకించగా ఈ నాటిక ప్రజలందరిని అలరింపజేసింది అనంతరం.మొక్కను నాటడం పారిశుధ్య కార్మికులకు సన్మానం స్కూల్ లో పిల్లలకు పెట్టే భోజనం తనిఖీ అంగన్వాడీ స్కూల్ పిల్లల హాజరు తనిఖీ పి ఎం ఈ జి పి సభ్యుల యూనిట్ ల పరిశీలన చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో మండల అధికారులు,మండల నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు అమ్మల కంటి అబద్ధం , గ్రామ పెద్దలు అల్లు నరసింహుర్తి, గుర్రం రామకృష్ణ, నాయకులు, సంఘ సభ్యులు, వెలుగు ఎపిఎమ్, సిసి లు, ఏపీ సీఎం అఫ్ సిబ్బంది విఓఏ లు పాల్గొనడం జరిగింది...

## ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిధం



**జి.మాడుగుల జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ప్లాస్టిక్ రహిత మండలం గా టీ మార్చేందుకు అందరూ సహకరించాలని ఎంపీడీవో డేవిడ్ రాజ్ కోరారు. శనివారం తహశీల్దార్, సి డీ పీ ఓ, వెలుగు, పాలు పాఠశాల ల విద్యార్థులతో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ రహిత మండలం కోసం ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ ను ఆది లోనే నిర్మూలించాలని ఆయన కోరారు. ప్రధానంగా వారపు సంతలు జరిగే చోట్ల ప్లాస్టిక్ నిషేధిత కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. ఆ దిశగా అవగన కల్పించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్ గిడ్డి, సీడీపీఓ దేవి, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏ ఈ విజయ్ కుమార్,విద్యార్థులు, సచివాలయం సిబ్బంది, ఎంపిటిసి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ లకు ఐడీ కార్డు తప్పనిసరి.



**జి.మాడుగుల, జూలై 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఫోటో లు తీసే ఎవరికైనా ఐడీ కార్డులు తప్పక ఉండాలని ఫోటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు జాన్ రాజ్ తెలిపారు. శనివారం మడుగులమ్మ ఫోటో గ్రాఫర్ ల సమావేశం రామాలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో కొన్ని ముఖ్య మైన తీర్మానాలు చేశారు. మండలంలో ఎక్కడ ఎలాంటి శుభకార్య క్రమాలకు ఫోటోలు, వీడియో లు తీయాలంటే సంఘం గుర్తింపు కార్డు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రతి నెల సంఘం కోసం పొదుపు చెల్లించాలని సూచించారు. ప్రతి రెండో శనివారం జరిగే సమావేశంలో ప్రతి ఫోటో గ్రాఫర్ హాజరు కావాలని తీర్మానించినట్టు జాన్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులు అన్ని విషయాల పై అవగాహన కలిగి ఉండాలి




**జి.మాడుగుల, జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ఆశ్రమాలలో ఉన్న విద్యార్థులు అన్ని విషయాల పై అవగాహన కలిగి ఉండాలని ఎస్పై షణ్ముఖరావు అన్నారు. శనివారం బంధవీధి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ అంశాల పై అవగా విద్యార్థులకు పోక్సో చట్టం, బాల్యవివాహం నిషేధ చట్టం, కెరీర్ గైడెన్స్ గూర్చి అవగాహనహన కల్పించారు కల్పించారు.

## కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



**జి.మాడుగుల, జూలై 19 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండల పంచాయతీ కార్యదర్శుల కార్య వర్గం ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల యూనియన్ గౌరవ అధ్యక్షులుగా డి.విజయరాజు, అధ్యక్షులుగా ఆర్.రవిశాస్త్రి, ఉపాధ్యక్షులుగా జె.అచ్చిన్నాయుడు, ప్రధాన కార్యదర్శిగా కె.చిన్నంనాయుడు, జాయింట్ కార్యదర్శిగా కె.వెంకట్, ట్రెజరరీగా ఎన్. శ్రీనివాసరావు తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. జి.మాడుగుల మండలంలో పంచాయతీ, గ్రామాలు అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మోదుగుల బసవపున్నారెడ్డి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన సీనియర్ నాయకులు పార్టీ తొలినాళ్ల నుండి పార్టీ పురోభివృద్ధి కోసం పనిచేసిన పిట్టలవానిపాలెం మాజీ ఎంపీపీ మోదుగుల విద్యా సంస్థల అధినేత మోదుగుల బసవన్న రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించటమైనది ఈ నియామకంపై బాపట్ల నియోజకవర్గం బాపట్ల కర్లపాలెం పిట్టల వాని పాలెం మండలంలోని పార్టీలకు కుల మతాలకు అతీతంగా ప్రజలు మోదుగుల అభిమానులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

## లాలం అచ్చిరాజు సంతాప సభలో పాల్గొన్న

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వెన్నెల పాలెం గ్రామంలో శనివారం జరిగిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు లాలం అచ్చిరాజు సంతాప సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభాపతి చింతకాయల ఐనపాత్రుడు విచ్చేసి ముందుగా అచ్చిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కొన్ని నిమిషాలు పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమం అనంతరం అచ్చిరాజు కుటుంబ సభ్యులను కలసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ స్వర్గీయ అచ్చిరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియేషన్ గా పాల్గొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారని ఆయన కొనియాడారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ నర్సీపట్నం మండల అధ్యక్షులు శ్రీరంగస్వామి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాతవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద మొక్కలు నాటిన తాసిల్దారియే వేణుగోపాల్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ తమ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఎల్ల వద్ద ఒక మొక్క నాటాలని ప్రతి ఒక్కరి పుట్టినరోజున మొక్కల పంపిణీ చేయాలని దీనివలన పర్యావరణాన్ని సమతుల్యం చేసుకోవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాలు బాబు నాతవరం గ్రామపంచాయతీ కార్యదర్శి లాలం శేషు నాతవరం తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20 వేలు ఆర్థిక సహాయం..!



**జలదంకి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ చింతలపాలెం గ్రామానికి చెందిన సత్తెనపల్లి చందు, పొట్లూరు శ్రీనివాసులు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కావలి వైద్యశాలలో వైద్యం చేయించుకుంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి 10000 రూపాయల వంతున ఆర్థిక సహాయం అందించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు సుధీర్ ఉన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం.. రాజపూడి సర్పంచ్ బుసాల విష్ణు మూర్తి




**కాకినాడ జిల్లాజగ్గంపేట జూలై 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాజపూడి సర్పంచ్ బుసాల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో జగ్గంపేటశాసనసభ్యులుజ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి మూర్తి నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి ఏవీఎస్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పారిశుభ్రత గురించి తడి చెత్త,పొడి చెత్త విడివిడిగా వేయాలని, ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులు. నిషేధించడం జరిగిందని గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం కార్యక్రమం చేయడం జరిగిందని ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడదామని రాజపూడి సర్పంచ్ విష్ణుమూర్తి అన్నారు. అనంతరం స్కూల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అధికారులు, నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లె బ్బు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రేఖ బుల్లి రాజు, గ్రామ టిడిపి అధ్యక్షులు గనిశెట్టి సన్యాసిరావు, బత్తుల వెంకన్న రాజపూడి సచివాలయ సిబ్బంది అంగన్వాడి వర్కర్లు, ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కారును ఢీ కొట్టిన మోటార్ సైకిల్.



**కావలి, జూలై 19 (అఖండ భూమి న్యూస్):** జమ్మలపాలెం పెట్రోలు బంకు ఎదుట కావలి ఉదయగిరి రోడ్డుపై శనివారం సాయంత్రం జరిగిన యాక్సిడెంట్లో బుడంగుంటకు చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కావలి నుంచి జలదంకి వైపుకు వెళ్తున్న కారును మోటార్ సైకిల్ ఢీకొంది. కారు ఒక్కసారిగా పెట్రోల్ కోసం పెట్రోల్ బంకు కు టర్నింగ్ తిరగడంతో వెనుక వైపు వస్తున్న మోటార్ సైకిల్ ఒక్కసారిగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో బుడంగుంట గ్రామానికి చెందిన శెట్టిపల్లి వివేక్, పోతిపోగు మాతయ్యలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స కోసం కావలికి తరలించారు. కారు డ్రైవర్ కు కానీ, కారులో ఉన్న వారికి కానీ ఎలాంటి ప్రమాదం లేదు.జలదంకి ఎస్ఐ లతీపున్నిసా కేసు నమోదు చేశారు.

## కలివెల పాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**నెల్లూరు జూలై 19 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు రూరల్ మండలం కలివెల పాలెం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనూష, టిడిపి ఇన్చార్జి వెండి చర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అనూష మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని సూచించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి వెండి చర్ల వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ..... ప్లాస్టిక్ వాడకం వల్ల ముఖ్యంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నదని, మూగ జీవాలు ప్లాస్టిక్ తినడం వలన చనిపోతాయని తెలిపారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా కృత్రిమ బ్యాగులు వాడడం మంచిదన్నారు.ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని కలివేల పాలెం లో నిర్వహించామన్నారు. ప్రజలకు ప్లాస్టిక్ కవర్ల యొక్క వినియోగం మీద అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ కవర్లను వినియోగించకూడదని వాటి వల్ల వచ్చే నష్టాలను తెలిపారు. అనంతరం దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని సూచించారు. ఒకవేళ అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలివెల పాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పనితీరులో పేట మున్సిపాలిటీకి 15వ ర్యాంకు : ప్రత్తిపాటి

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట సాధ్యమవుతుంది

కాలువలు, రోడ్లు ఆక్రమించిన వారు తక్షణమే ఆక్రమణలు తొలగించాలి.

ప్రజలు.. వాహనదారుల ఇబ్బందులు దృష్ట్యానే రోడ్ల విస్తరణ చేపడుతున్నాం






**చిలకలూరిపేట జూలై 19 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలోని 100కు పైగా మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో 15వ స్థానంలో నిలిచిందని, అందుకు కారణమైన అధికారులు.. సిబ్బంది.. కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమిప్రభుత్వ సంకల్పం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పిలుపుతో శనివారం పట్టణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. చెత్తసేకరణ నిమిత్తం రూ.4లక్షలతో కొనుగోలు చేసిన తోపుడుబండ్లు, డస్ట్ బిన్లను మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగంలో బాగా పనిచేసిన కార్మికులను ప్రత్తిపాటి అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి.... కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని మద్దిమల్లయ్య వీధి నుంచి మెయిన్ బజార్.. మెడికల్ బజార్ మీదుగా కళామందిర్ కూడలివరకు సాగింది.

**ప్రజల సహకారంతోనే స్వచ్ఛత %-% శుభ్రతలో అగ్రస్థానంలో నిలుస్తాం..**

ప్రభుత్వ నిర్ణయాలు.. విధానాలకు తోడు ప్రజలు సహకరిస్తేనే చిలకలూరిపేట పట్టణం స్వచ్ఛత : శుభ్రతలో అగ్రస్థానంలో ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే ముఖ్యమంత్రి అనుకున్న స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాకారమవుతుందన్నారు. పట్టణంలో సేకరించే చెత్తను నిత్యం వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్లకు తరలిస్తున్నారని, డంపింగ్ యార్డ్ లను కూడా సుందరీకరించే పనులు చురుగ్గా జరుగుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**కాలువలు, రోడ్లపై ఉన్న దుకాణాలు.. బండ్లను వెనక్కు పెట్టుకోండి..**

పట్టణంలోని ఆక్రమణల్ని తొలగించి, రోడ్ల విస్తరణ చేపట్టనున్నామని, వీధి వ్యాపారులు... దుకాణదారులు ఎవరూ రోడ్లను ఆక్రమించవద్దని, ఇప్పటికే కాలువలు దాటి ముందుకు వ్యాపారాలు పెట్టుకున్నవారు స్వచ్ఛందంగా వెనక్కు పెట్టుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కాలువలపై ఆక్రమణలు పెరగడంతో మురుగునీటి సరఫరాకు కూడా అడ్డంకులు ఏర్పడుతున్నాయన్నారు. దుకాణదారులు.. చిరువ్యాపారులు ప్రజల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సహకరించాలన్నారు. అప్పుడే రోడ్ల విస్తరణ జరిగి.. ప్రజలకు, ముఖ్యంగా వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. స్వచ్ఛాంధ్ర ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లను సందర్శించిన

ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్.




**యలమంచిలి, జూలై 19 (అఖండ భూమి న్యూస్):** ఎలమంచిలి (18 వ వార్డ్ రాంనగర్)లో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమా కుమారి. సందర్శించారు లబ్ధిదారుల అడిగి సమస్యలను టీడ్కో చైర్మన్ అడిగి తెలుసుకుని లబ్ధిదారులు సమస్యలను త్వరగా పరిష్కరించే బాధ్యత తీసుకుంటాము. అని కూటమి ప్రభుత్వం పాలనలో పేదలకు నివాస యోగ్యంగా, మౌలిక సదుపాయాలతో గృహాలు నిర్మించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తెలిపారు అని మౌలిక సదుపాయాలు కల్పించి రాష్ట్రంలో ఉన్న 70 వేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారు లకు అందిస్తామని రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఎలమంచిలి మున్సిపాలిటీ 18 వ వార్డు పరిధి రాంనగర్ టిడ్కో ఇళ్లను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్లకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్లను త్వరత గతిన పూర్తిచేసి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 18 వ వార్డులో పరిధి ఉన్న టిడ్కో ఇళ్లకు తాగు నీరు సరఫరా, డ్రైనేజీల పనులు పూర్తికావాల్సి ఉందని తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి త్వరితగతిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం లబ్దిదారుల పేరిట బ్యాంకు రుణాలను తీసుకుని ఇళ్లను నిర్మించకుండా దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారు లకు అందేవరకు బ్యాంకు రుణాలకు చెందిన అంశాన్ని ప్రభుత్వం చూసుకుంటోందని లబ్ధిదా రులు ఎటువంటి ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. డిసెంబర్ నాటికి 70 వేలు ఇళ్లను పూర్తిచేయడానికి దాదాపు రూ.1500 కోట్లు అవసరమని తెలిపారు.... కార్యక్రమంలో అధికారులు జనసేన బొడ్డపు శ్రీను,కోటార్ శ్రీనివాస్ మాస్ట్రో, లంక ఉదయ్, వూట కూటి శ్రీను, టిడిపి శ్రీను పడాల్చందర్రావు, ఆడారి రాంబాబు ఆడారి ఆదిమూర్తి బిజెపి పప్పు ఈశ్వరరావు,సిహెచ్ సంతోష్, కుమార్ నాయకులు తదిరులు పాల్గొన్నారు...

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మోదుగుల బసవపున్నారెడ్డి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 19 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన సీనియర్ నాయకులు పార్టీ తొలినాళ్ల నుండి పార్టీ పురోభివృద్ధి కోసం పనిచేసిన పిట్టలవానిపాలెం మాజీ ఎంపీపీ మోదుగుల విద్యా సంస్థల అధినేత మోదుగుల బసవన్న రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించటమైనది ఈ నియామకంపై బాపట్ల నియోజకవర్గం బాపట్ల కర్లపాలెం పిట్టల వాని పాలెం మండలంలోని పార్టీలకు కుల మతాలకు అతీతంగా ప్రజలు మోదుగుల అభిమానులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



**సీతారాంపురం జూలై 19 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు, పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న చెత్త, ఎండిపోయిన గడ్డి మొక్కలు, తొలగించారు, చెత్తను తొలగించిన అనంతరం చీపుర్లతో ఆవరణం శుభ్రం చేశారు, అనంతరం స్థానిక కాలేజీలో విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణ మీద అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యస్ దాని, కానిస్టేబుల్స్ ప్రవీణ్, విజయ్, రవి, విజయలక్ష్మి, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు,

## ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య..

ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19 (అఖండ భూమి న్యూస్):** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ నాయక్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559